


ఎన్నికల నివేదికలు త్వరగా సమర్పించాలి : స్నేహ శబరీష్

2లో





# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 7 డిసెంబర్ 2025 16 పేజీలు


పంచాయతీ పోరు



# 'బెల్ట్' జోరు..!

2లో



- గ్రామాల్లో అడ్డగోలుగా మద్యం బెల్టు దుకాణాల నిర్వహణ
- వెక్కిరింతల పాలవుతున్న ఎన్నికల కోడ్
- వైన్‌షాపులకు దీటుగా చిల్లర దుకాణాలలో మద్యం అమ్మకాలు
- ఎన్నికల అదును చూసి అధిక ధరలకు విక్రయాలు
- బెల్టుషాపులపై కన్నెత్తని ఎక్సైజ్ శాఖ..
- అధికారులు బెల్టు తీస్తేనే ప్రశాంతంగా ఎన్నికలు

ములుగు జిల్లాలో ఏటూరునాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి మండ లాలలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగు తుండగా.. ఎన్నికల కోడ్ ను వెక్కిరించి మరోవైపు బెల్ట్ షాపులు అడ్డాగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. గత రెండు రోజులుగా పల్లెల్లో మద్యం ఏరులైపారుతున్నది. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటీ నుంచి కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న యథేచ్ఛగా బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలు బహిరంగంగానే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల కోడ్ వెక్కిరింతల పాలవుతుందని స్థానిక యువత అంటున్నారు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

## హన్మకొండ అడిషనల్ కలెక్టర్ ఇంట్లో

# నోట్ల కట్టలు..

**హన్మకొండ కలెక్టరేట్ ముందే టపాసులు పేల్చిన బాధితులు...**

2లో


హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త : హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నిన్న రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కాగా, శనివారం ఉదయం నుంచి హనుమకొండలోని వెంకట్ రెడ్డి నివాసంలో సోదాలు జరిపి రూ.30 లక్షల నగదు, పెద్ద ఎత్తున ల్యాండ్ డాక్యుమెంట్లు, లాకర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



## మందు.. విందు..

# షురూ

2లో



**గెలుపు లక్ష్యంగా ఆశావహుల ఆఫర్..**

**మద్యం, డబ్బు పంచే ఏర్పాట్లలో అభ్యర్థులు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో : గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి గ్రామానికి ప్రథమ పౌరుడు ఉండాలనే ఉద్దేశంతో రాజ్యాంగం 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించింది. తమ ఓటు ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించే వారిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఓటు హక్కును కల్పించింది. కానీ నేడు సర్పంచ్ పదవికి బేరాలు వదుస్తున్నాయి. వేలం పాటలు నడుస్తున్నాయి. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఓటర్లను ఆకర్షిం చడానికి పలు రకాల దావత్లను, ఆఫర్లను ఎరవేసి ఓట్లు దండుకుంటున్నారు.

## ఎన్నికల నివేదికలు త్వరగా సమర్పించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ఉపసంహరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :** ఎన్నికలకు సంబంధించిన నివేదికలు త్వరగా సమర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఎంపీడీవో, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని ఐనవోలు, పంథిని క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్, వార్డు స్థానాల ఉపసంహరణ ప్రక్రియను పరిశీలించారు.ఐనవోలు క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐనవోలు, పున్నేలు, ఒంటిమామిడిపల్లి, ఉడతగూడెం గ్రామాలు, పంథిని క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంథిని, కక్కిరాలపల్లి, పెరుమాండ్ల గూడెం గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు ఏకగ్రీవమైన వివరాలను ఎంపీడీవో నర్మద, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఎన్నికల ప్యాక్రియా జరగాలని అన్నారు. విత్ డ్రా అయ్యాయని, ఎన్ని ఏకగ్రీవమయ్యాయని, అభ్యర్థుల నుండి నామినేషన్ల ఉపసంహరణ ఎలా తీసుకుంటున్నారని, ఫారం 9 ఎలా ప్రిపేర్ చేస్తారని, ఏమైనా ఏకగ్రీవాలు అవుతున్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నివేదికలు ఆలస్యం చేయకుండా త్వరగా పంపాలన్నారు. నామినేషన్లు ఉప సంహరించుకున్న అభ్యర్థుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నర్మదా, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీఓ రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికల దావత్ షురూ !

### గెలుపు లక్ష్యంగా ఆశావహుల ఆఫర్..

### మద్యం, డబ్బు పంచే ఏర్పాట్లలో అభ్యర్థులు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో :** గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి గ్రామానికి ప్రథమ పౌరుడు ఉండాలనే ఉద్దేశంతో రాజ్యాంగం 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించింది. తమ ఓటు ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించే వారిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఓటు హక్కును కల్పించింది. కానీ నేడు సర్పంచ్ పదవికి బేరాలు వడుస్తున్నాయి. వేలం పాటలు నడుస్తున్నాయి. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఓటర్లను ఆకర్షిం చడానికి పలు రకాల దావత్లను, ఆఫర్లను ఎరవేసి ఓట్లు దండుకుంటున్నారు.

### ఎన్నికలు అంటేనే సుక్క. ముక్క..

ఎన్నికలు అంటే సుక్క ముక్క అనే ట్రెండ్ కొనసాగుతుంది. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో కుల పెద్దలు నలుగురిని ప్రభావితం చేసే కార్యకర్తల ను మద్యంతో దావతులు చేశారు. మాంసం, డబ్బు, మధ్యల పంచడానికి గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. ప్రతిరోజు గ్రామాల్లో ఎన్నికల్లో విజయం సాధించాలని తాపత్రయంతో 10, 20 మందికి ఒక్కొక్క టీం తయారుచేసి దావతులు ఇస్తున్నారు. మద్యం, మాంసం ఆశచూపి ఓటర్లను ఆకర్షింప చేసుకుంటున్నారు..

### కుల సంఘాలకు ఆఫర్లు...

ఆశావహులు తమ గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఆయా రాజకీయ.పార్టీల్లోనూ ఆశావాహులు కుల సంఘాల ఆధారంగా చేసుకుని ప్రయత్నాలు మొదలు పెట్టారు. కులంలో ఉన్న ఓట్ల ఆధారంగా మాంసం, డబ్బు, మద్యం పంచే ఏర్పాట్లను చేస్తున్నారు. ఎన్నికలల్లో సర్పంచ్ నన్ను గెలిపిస్తే. సంఘానికి అది చేస్తా ఇది చేస్తానని రకరకాల ఆఫర్లు ఇస్తున్నారు.

### ఆరు రోజులు దావత్లు..

పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడానికి 5 రోజులు గడువుంది. ఈ 5 రోజులు ఓటర్లను మభ్యపెట్టి దాపతులు ఇస్తే మనమే గెలుస్తామని గల్లీకొకరిని ఇన్చార్జిలను నియమించుకున్నారు. తమ్మ నువ్వు ఈ గల్లీ చూసుకో, తమ్మి నువ్వు ఈ గల్లీ చూసుకో అని గల్లీకి ఒకరిని నియమించుకున్నారు గ్రామము లో ఎన్నికల ఫుల్ జోష్ కనిపిస్తుంది 5రోజు దాటితే కానీ ఎవరి ఎత్తుగడ పనిచేస్తుందో వేచి చూడాల్సిందే



### హన్మకొండ అడిషనల్

# కలెక్టర్ ఇంట్లో నోట్ల కట్టలు....

### హన్మకొండ కలెక్టరేట్ ముందే టపాసులు పేల్చిన బాధితులు...

**హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :** హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నిన్న రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే.కాగా, శనివారం ఉదయం నుంచి హనుమకొండలోని వెంకట్ రెడ్డి నివాసంలో సోదాలు జరిపి రూ.30 లక్షల నగదు, పెద్ద ఎత్తున ల్యాండ్ డాక్యుమెంట్లు, లాకర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మరో వైపు వెంకట్ రెడ్డి బాధితులు ఏకంగా హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయం ముందే టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. వెంకటరెడ్డి బాధితులు మా పాపం పండింది అని వాపోతున్నారు. అదే సమయంలో ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో సీఐలు శనివారం,తనిఖీలు నిర్వహించారు. నగదు భారీ మొత్తం అయన ఇంట్ల దొరకడం అయన లంచ గొండి తనానికి నిదర్శనం అయ్యింది అని నగర వాసులు అనుకుంటున్నారు.





### పంచాయతీ పోరు...

# బెల్టు షాపుల్లో మద్యం జోరు..

గ్రామాల్లో అడ్డగోలుగా మద్యం బెల్టు దుకాణాల నిర్వహణ

వెక్కిరింతల పాలవుతున్న ఎన్నికల కోడ్

వైన్‌షాపులకు దీటుగా చిల్లర దుకాణాలలో మద్యం అమ్మకాలు

ఎన్నికల అదును చూసి అధిక ధరలకు విక్రయాలు

బెల్టుషాపులపై కన్నెత్తని ఎక్సైజ్ శాఖ..

అధికారులు బెల్టు తీస్తేనే ప్రశాంతంగా ఎన్నికలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు జిల్లాలో ఏటూరునాగారం, గోవిందరావుపేట,తాడ్వాయి మండ లాలలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగు తుండగా.. ఎన్నికల కోడ్ ను వెక్కిరించి మరోవైపు బెల్ట్ షాపులు అడ్డాగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. గత రెండు రోజులుగా పల్లెల్లో మద్యం ఏరులైపారుతున్నది. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటీ నుంచి కోడ్ అమల్లోకి వచ్చింది.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న యథేచ్ఛగా బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలు బహిరంగంగానే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల కోడ్ వెక్కిరింతల పాలవుతుందని స్థానిక యువత అంటున్నారు. వెక్కిరింతల పాలవుతున్న ఎన్నికల కోడ్.మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోరు అధికార కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా హోరా హోరీగా పల్లె పోరు జోరుమీదున్నది.ఎన్నికల సీజన్ కావడంతో మందుబాబులను రాజకీయ నేతలు మద్యం,విందులతో లొంగదీసు కుంటున్నారు. గతంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే బెల్టు దుకాణాలపై ఉక్కుపాదం మోపే అధికారులు ఈసారి కనీసం కన్నెత్తి చూడకపోవటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పార్టీల నేతలకు ఎక్సైజ్ శాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారని ఆరోపణలు వినబ డుతున్నాయి. ఏటూరునాగారం మండలంలో 12 గ్రామపం చాయతీలు ఉండగా శంకరాజుపల్లి గ్రామం సర్పంచిని వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఏటూరునాగారం మండలంలో ఇంకా 11 గ్రామపం చాయతీలకు పంచాయతీ ఎన్నికలు జరగాల్సి ఉంది. గోవిందరావుపేట మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలు ఉండగా రాఘవపట్నం, ముత్తాపూర్ రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఇంకా 16 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాలి. తాడ్వాయి మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా అకంపల్లి, నర్సాపూర్, పంబాపూర్ గ్రామ పంచయతీలు ఏకగ్రీవమయ్యాయి.అక్కడ 15 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాలి. ఈ క్రమంలో ఏటూరు నాగారం మండలంలోని 4 వైన్ షాపులు,గోవిందరావుపేట మండలంలోని 4 వైన్ షాపులు,తాడువాయి మండలంలోని 4 వైన్ షాపుల నిర్వాహకుల అండతోనే ఈ మూడు మండలాలలో బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా ప్రోత్సహిస్తున్నారని తెలుస్తోంది.మద్యం దుకాణదారులు కూడా వీటిని ప్రోత్సాహిస్తూనే అమ్మకాలు పెంచుకుంటున్నారు. వీటికి అనుమతులు లేకున్నా ఎన్నికల కోడ్ ఉన్న వేళఅధికారులు ఎటువంటి చర్యలు తీసు కోరు. అధికారులకు ముడుపులు అందాలన్న ఆలోచనతో బెల్టు దుకాణా లకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఎన్నికల కోడ్ వెక్కిరింతల పాలవుతున్నది. ఏదేమైనా గ్రామాల్లో అధికారులు బెల్టు తీస్తేనే ఎన్నికలు ప్రశాంతంగా ముగుస్తాయని ఓటర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కుల సంఘాల పెద్దలు...

## చెక్కులతో తస్మాత్ జాగ్రత్త...

మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలలో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి పోటీ చేసే సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులు కుల సంఘాలను ప్రసన్నం చేసుకునేందుకు కొందరు నగదు రూపాయల ఒప్పందం కుదుర్చుకుంటే మరికొందరు నగదు కాకుండా చెక్కులను సంఘ పెద్దల వద్ద ఉంచుతామని హామీల వర్షం కురిపించి ఓటర్ మహాశయులను ప్రసన్న చేసుకోవడంతో పాటు కుల పెద్దలను కాక పడుతున్నారు ఇక ఇక్కడ చిత్రం ఏమిటంటే అభ్యర్థి బ్యాంకు చెక్కు ఇవ్వడంతో పాటు దానిపైన సంతకం మాత్రం అభ్యర్థి కాకుండా ఇతరులతో సంతకాలు పెట్టిస్తూ కుల సంఘాల పెద్దలకు అందజేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం కుల పెద్దలు జాగ్రత్తగా ఉండాలని సంబంధిత గ్రామాల పెద్దలు కోరుతున్నారు ఇంటింటికి తిరిగి ప్రచారం చేసుకునే బదులు కుల సామాజిక పెద్దలతో ఒప్పందాలను కుదుర్చుకుంటే గెలుపు సులభతరం అవుతుందని అభ్యర్థులు ఒప్పందాలను చేసుకుంటున్నట్టు పలు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. కుల సంఘాల భవనాలను నిర్మిస్తామని గెలిచిన తర్వాత లేదంటే ఆ కులాలకు టెంటు సామాగ్రిని అందిస్తామని ఇతర సదుపాయాలను చేస్తామని హామీ ల వర్షాన్ని అభ్యర్థులు కురిపిస్తున్నారు . అందరూ పోటీదారులు హామీలను గుప్పించడంతో ఓటర్ మహాశయులు ఎవరికి ఓటేయాలని సంకట స్థితి నెలకొంది డబ్బున్న వారికి ఓటు వేయడమా లేక అభివృద్ధి చేసే వారికి ఓటు వేయడమా అనేది ఓటర్ విజ్ఞతకే వదిలి పెట్టాల్సిన పరిస్థితి ఉంది.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరగాలి..

### -జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

*ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో*

రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ శుక్రవారం మొగుళ్లపల్లి మండలంలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట, రంగాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, తూకపు



యంత్రాల పని తీరు, తేమ శాతం కొలిచే పరికరాల పనితీరు, ధాన్యం రవాణా ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతుల నుండి నేరుగా ధాన్యం స్వీకరణ, చెల్లింపుల ప్రక్రియ వేగవంతం, రద్దీ నివారణ, కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తేమ శాతం కారణంగా కొనుగోలులో ఆలస్యం కాకుండా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులులకు సూచించారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థ పూర్తిగా రైతులకు అనుకూలంగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా సాగాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు తమ కర్తవ్యాలను నిబద్ధతతో నిర్వర్తించాలి..

### -జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

### -ఎన్నికల విధుల కర్తావ్యాలపై దిశానిర్దేశం..

*ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రీసైడింగ్ ఆఫీసర్ల (పీఓ) శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు



కలెక్టర్ పడాల అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధులు, బాధ్యతలు, పోలింగ్ డే నాటి కర్తవ్యాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారురు. అధికారులు తమ కర్తవ్యాలను నిబద్ధతతో నిర్వర్తించి, జరగబోయే ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

## శేరిపురం పంచాయతీ సర్పంచ్ భారతీ ఏకగ్రీవం

*గార్ల,డిసెంబర్6,ప్రభాతవార్త:*

మండలంలోని శేరిపురం పంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన గుగులోతు భారతీకిషన్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది. శనివారం నామినేషన్‌ల ఉపసంహరణ కావడంతో పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థులుగా బిఆర్ఎస్ బలపిర్చన కీర్తి, స్వతంత్ర్య అభ్యర్థి సరితలు ఉపసంహరించుకోవడంతో గుగులోతు భారతీ సర్పంచ్‌గా ఎన్నిక కావడం లాంచనం కానుంది. ఈ పంచాయతీలో ఎనిమిది వార్డులకు గాను ఆరు వార్డులకు ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్‌లు వేయగా ఇవి సైతం ఏకగ్రీవం కానున్నాయి. మరో రెండు వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.



## విశ్వనాథపురం సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నికపై గ్రామస్తుల ఆగ్రహం

### డప్పుల దండోరా.

### 25 లక్షల ప్యాకేజీ ఆరోపణలు గ్రామ పెద్దలు.

*గీసుగొండ ప్రభాతవార్త.*

గ్రామస్తుల అనుమతి లేకుండా సర్పంచి ఏకగ్రీవం మాకు వద్దంటూ గ్రామ పెద్దల ఆగ్రహం. గీసుకొండ మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో సర్పంచి, ఉపసర్పంచి ఏకగ్రీవ ఎన్నికపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. గ్రామ ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా కొందరు అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష (బి ఆర్ ఎస్) నాయకులు కలిసి గ్రామ ప్రజల అనుమతి కోరకుండానే వారికి ఇష్టమొచ్చిన రీతిలో వారికి నచ్చిన వ్యక్తులను



అధికార పార్టీకి సర్పంచి, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ కు ఉపసర్పంచి ఇచ్చి వారి నుండి 25 లక్షల బోనాంజ ఇచ్చేటట్లు ఒప్పందము కుదుర్చుకొని బడా నాయకులు జేబులు నింపుకునే పరిస్థితి నెలకొంది. ఒకవేళ ఏకగ్రీవంగా సర్పంచ్ నీ ఎన్నుకున్నట్టయితే వారు ఇచ్చేటటువంటి డబ్బులు గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఖర్చు చేయాలి కానీ అలా కాకుండా వ్యక్తిగ తంగా నాయకులు లోపాయకారంగా జేబులు నింపుకునే పరిస్థితి గ్రామ ప్రజలకు తెలుస్తుంది. ఆ విధానము మంచి రాజకీయ నాయకుల తత్వము కాదు. అందువలన విశ్వనాథపురం గ్రామస్తులు పెద్ద ఎత్తున డప్పుల దండో రా తో గ్రామములోని వీధి వీధిన "ఈ ఏకగ్రీవం మాకొద్దు "ఇది ఒక రాజకీ య తత్వము కాదు అంటూ వాపోయారు. ఏకగ్రీవ ఎన్నిక గ్రామస్తుల అందరి సమక్షంలో జరగాలి. ఈ ఎన్నిక మాకు సమంజసంగా లేదు. మా గ్రామములో మరో విడత ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు మండల అధికారులను డిమాండ్ చేశారు. గ్రామ పెద్దలు అధికారులకు తెలిపినప్పటికీ ఎవరూ పట్టించుకోనటువంటి "వైనం" అగుపడుతుంది. అందువలన ప్రజలు పెద్ద మొత్తంలో నిరసనలు వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా ఎలక్షన్ అధికారులు మా "మొరను" ఆలకించి "రెండవ విడత" సర్పంచి, ఉపసర్పంచి, వార్డు నెంబర్లకు ప్రజాస్వామ్య విధానములో ఎలక్షన్లు జరిపించాలని గ్రామ ప్రజలుగా కోరుచున్నాము. లేనియెడల ఇంతకంటే పెద్ద ఎత్తున నూతన రీతిలో ఆందోళనలు చేపడతామని తెలియజేశారు. ఈ నిరసనలు డప్పుల దండోరా కార్యక్రమంలో విశ్వనాధపురం గ్రామ ప్రజలు, పెద్దలు, పుర ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

## 16సర్పంచ్ స్థానాలకు 61మంది పోటీ..

### - 96వార్డు స్థానాలకు బరిలో 270మంది

*నర్మెట, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల పోరుకు సై అంటే సై అనేవిధంగా ఉంది. ఈసందర్భంగా 16సర్పంచ్‌స్థానాలకు గాను 61మంది బరిలో నిలువగా, 96వార్డుస్థానాలకు గాను 270మంది బరిలో నిలిచారు. మండలంలో 17గ్రామపంచాయతీలలో 148వార్డులు ఉన్నాయి. కాగా, ఇసుకబాయితండా సర్పంచ్ స్థానంతోపాటుగా 44మంది వార్డుసభ్యులు



శనివారం ఏకగ్రీవం కాగా, మిగిలిన 16 జీపీ స్థానాలకు 61మంది బరిలో నిలువగా, 148మంది వార్డుసభ్యుల్లో 44మంది వార్డుసభ్యులు ఏకగ్రీవంగా కాగా, 96వార్డుసభ్యులకు గాను 270మంది వార్డుసభ్యులు పోటీలో నిలిచారు.- నర్మెట మండలంలోని ఇసుకబాయి తండా సర్పంచ్‌స్థానంలో బాలాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.




## సాయి ఈశ్వరాచారి కి ఘనంగా నివాళులర్పించిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

*డిసెంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

42/ బీసీ రిజర్వేషన్ల సాధనకై ప్రాణార్పణ చేసిన తొలి అమరుడు సాయి ఈశ్వరాచారికి మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ హన్మకొండ జిల్లా బి ఆర్



ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. శనివారం జగదీర్ గుట్ట సాయి ఈశ్వరాచారి నివాస గృహం కి వెళ్లి సాయి ఈశ్వర చారి పార్థివదేహానికి నివాళులర్పించారు. మాజీ చీఫ్ విప్ శ్రీ వినయ్ భాస్కర్ గారితో పాటు కేయు జాక్ ఛైర్మెన్ కత్తెరపల్లి దామోదర్, కుమార్ మహేందర్, క్రాంతి, శ్రీధర్, వీరు, ఓంకార తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఎన్నికల విధులు చాలా కీలకం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*లింగాలఘణపురం, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

ఎన్నికల నిర్వహణ పకడ్బంధీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా లింఘాలఘణపురం మండలం బండ్లగూడెం రైతువేదికలో పిఓలకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పరిశీలించి పలు అంశాల మీద పిఓలకు కలిగిన అవగాహనను కలెక్టర్ స్వయంగా ప్రశ్నలు అడిగి పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీపోలింగ్‌కి ఆస్కారం ఇవ్వకుండా ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల విధులు చాలా కీలకమైనదని, ప్రతీఅంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికలముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, అంత సామాగ్రి సరిగా ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్‌లిస్ట్, బ్యాలెట్ పేపర్స్‌చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పీఓ డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ, సర్పంచ్, ఉపసర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మాస్టర్ ట్రైనర్స్ కోటి, శ్యామ్‌మొహన్, రాఘవులు, హరిప్రసాద్, రాజ శంకర్ పోలింగ్ ముందు రోజు నుండి కౌంటింగ్ వరకు పిఓల కార్యాచరణ, విధులు, బాధ్యతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'పొలం బాట'

**-కాటారం విద్యుత్ ఏడిఈ బి.రమేష్**

**-కాటారంలో విజయవంతంగా పొలంబాట కార్యక్రమం**

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'పొలం బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ బి.రమేష్ అన్నారు. శనివారం విద్యుత్ సిబ్బందితో కాటారంలో 'పొలం బాట' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులకు కెపాసీటర్లు, భద్రతా చర్యలపై సూచనలు చేసినట్లు తెలిపారు. రైతులకు సంబంధించిన సమస్యలను తెలుసుకొని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వారితో పాటు విద్యుత్ శాఖ కాటారం ఏఈ బానోత్ ఉపేందర్, లైన్ ఇన్స్పెక్టర్ మద్ది కిరణ్ కాంత్, లైన్‌మెన్ వడ్డేపల్లి చంద్రమౌళి, ఏఎల్ఎం శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## రౌడీయిజం గుండాయిజం చేస్తే కేసులు పెట్టొద్దా..?

**-మహిళపై దాడిని సమర్థిస్తూ ప్రెస్‌మీట్ పెట్టడం సిగ్గు చేటు..**

**-పుట్టకు మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే నైతిక హక్కు లేదు..**

**-విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం**

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఎటువైపు నడిపిస్తున్నాడు ఈ సమాజాన్ని, మంథని నియోజకవర్గ ప్రాంత ప్రజలను అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. శనివారం కాటారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించి మాట్లాడారు. హత్యలు, రౌడీయిజం, గుండాయిజం వైపా..లేక ప్రజాస్వామ్యం వైపా..నీవు నీ అనుచరులు హత్యలు చేస్తే కేసులు పెట్టొద్దంటావా అని అన్నారు. మహిళలపై దాడులు చేస్తే కూడా కేసులు పెట్టొద్దు అంటావా.. అమాయక దళితులు, గిరిజనులపై దాడులు చేస్తే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైతే నీ అనుచరులను, నిందితులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి కోర్టుల్లో బెయిల్లు ఇప్పిస్తావని అన్నారు. మంథని నియోజకవర్గంలో నీ ప్రభుత్వ కాలహాయంలో మహాముత్తారం మండలంలో ఈ సంఘటనలు చేసింది నీవు నీ అనుచరులు కాదా అని ప్రశ్నించారు. నడిరోడ్డు పైన గంగారం ప్రజలు చూస్తుండగా ఓ మహిళపై నీ ప్రధాన అనుచరులు దాడులు చేస్తే దానిని మీరు సమర్థిస్తూ ప్రెస్ మీట్ పెట్టడం నిజంగా సిగ్గుచేటని అన్నారు. నీవు నీ అనుచరులు చట్ట



వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని పోలీసులను సైతం బెదిరించడం నీ రౌడీయిజానికి, గుండాయిజానికి పరాకాష్ట అని అన్నారు. చట్ట వ్యతిరేక సంఘటన జరిగితే బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు పెట్టడం పోలీసుల ప్రధాన విధి అని, అట్టి కేసులలో బెయిల్ పొందడం నిందితుల హక్కు అని అన్నారు. ఈ కనీస ప్రాథమిక సూత్రం తెలవని నీవు ఎమ్మెల్యేవు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలా అయ్యావని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయి కాబట్టి మంథని నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఇలాంటి ప్రెస్ మీట్‌లు పెట్టడం, పోలీసులను బెదిరించడం నీకు పరిపాటిగా మారిందని అన్నారు. గట్టు వామన రావు దంపతుల హత్య కేసులో సహనిందితుడివి నేరాన్ని ప్రోత్సహించింది నీవే అని దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు భావించింది కనుకనే సిబిఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) అనే స్వతంత్ర దర్యాప్తు సంస్థకు కేసును అప్పగించిందన్నారు. మహిళలపై దాడులు చేస్తే కేసులు పెట్ట వద్ద అంటే నువ్వు నీ అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలపై దాడులు చేస్తామని హెచ్చరించినట్లా అని అన్నారు. అందుకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులను అడ్డుకుంటున్నావా..? మంత్రి శ్రీధర్‌బాబు ఏనాడు రౌడీయిజంని ప్రోత్సహించలేదని, తన అనుచరుడైన ఎంతటి దగ్గరివాడైన కూడా చట్ట వ్యతిరేక పనులు చేస్తే సహించడన్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేరును ఉచ్చరించడానికి కూడా నీకు కనీస అర్హత లేదన్నారు. నీ పత్రికా సమావేశం మొత్తం కాటారం మండలం గంగారం గ్రామంలో జరిగిన మీ అనుచరులు చేసిన దాడిని సమర్థిస్తూ సాగిందన్నారు. తద్వారా నువ్వు మహిళా ద్వేషిగా ముద్రపడినావని, మహిళలంటే నీకు గౌరవం లేదా అని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇలాంటి నువ్వు శ్రీధర్ బాబుని విమర్శించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల బాగోగులు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, వారి తమ్ముడు శ్రీను బాబు చూసుకుంటారన్నారు. కావాల్సి కొని రెచ్చగొట్టే విధంగా ఇలాంటి దుర్మార్గపు నీచ రాజకీయాలు చేస్తున్నావని, నీకంటే మించిన నీచుడు లేడని, గుర్తుపెట్టుకో ఖబర్దార్ పుట్ట మధు ఇంకా ఇలాంటి విధానమే కొనసాగిస్తే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, కాటారం మండల ప్రచార కమిటీ కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తెప్పల దేవేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అజీజ్, మాజీ సర్పంచ్ అంగజాల అశోక్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు కొట్టే ప్రభాకర్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, అయిత శకుంతల, ఎలుబాక సుజాత, కుమార్ యాదవ్, దేవేందర్ యాదవ్, అక్కపాక మల్లయ్య, రాజ్ కుమార్, బెడిక గౌరక్క, మంత్రి నరేష్, కిషోర్, కొండగోర్ల రాము ఉన్నారు.

## బిఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

**-పార్టీలోకి ఆహ్వానించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

మహదేవపూర్(పలిమెల), డిసెంబర్ 6, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, మాజీ సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. పార్టీలో చేరిన జవ్వాజి దంపతులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, మహదేవపూర్ మండల సీనియర్ నాయకులు కట్కం అశోక్, యూత్ కాంగ్రెస్ పలిమెల మండల అధ్యక్షులు దందేర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

మహదేవపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు అఖిల్ ఖాన్, జాఫర్ ఖాన్‌లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మండల అధ్యక్షుడు అక్బర్‌ఖాన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మైనారిటీ బ్లాక్ అధ్యక్షులు అస్రార్ ఖురేషీ, మైనారిటీ మండల అధ్యక్షులు ఎజాస్ అహ్మద్, ప్రచార కమిటీ కడార్ల నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోట సమ్మయ్య, దాగం సంతోష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

**-బాలికల గురుకులంలో సైబర్ భద్రతపై అవగాహన సదస్సు**

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాటారం డిఎస్పీ ఏ.సూర్యనారాయణ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా శనివారం కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్‌లో భాగంగా సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటారం డిఎస్పీ ఏ.సూర్య నారాయణ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న సుమారు 300మంది విద్యార్థినీలు అవగాహన



సదస్సులో పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థినీలకు సైబర్ నేరాల పట్ల వివరించి, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థినీలచే సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై-2 కోడూరి రాజశేఖర్, మహిళా ఎస్సై మానస, గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మీ, పోలీస్, గురుకులం సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో నియామక ఉత్తర్వులు అందేలా చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ భూపాలపల్లి, చిట్యాల, టేకుమట్ల, పలిమెల మండలాలకు సంబంధించి రెండవ దశ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..విధులు కేటాయించిన పోలింగ్ సిబ్బందికి సకాలంలో నియామక ఉత్తర్వులు అందేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అంతరాయాలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 9వ తేదీన అన్ని మండలాలలో పోలింగ్ విధులు నిర్వహించే పిఒ, ఓపిఓలకుశిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో శిక్షణ ఎంతో కీలకమైందని, శిక్షణా తరగతులకు హాజరు కావడం తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లి 26 సర్పంచ్, 216 వార్డులు, చిట్యాల 26, 218, పలిమెల 8, 62, టేకుమట్ల 25, 198 మొత్తం 85 గ్రామ పంచాయతిలకు, 694 వార్డులకు కలిపి 20 శాతం రిజర్వ్ సిబ్బందితో కలిపి 833 పిఓలకు, 924 ఓపిఓలకు, మొత్తం 1757 మందికి రాష్ట్ర ఎన్నికల సంగం పోర్టల్ నందు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఈశ్వరాచారి ఆత్మాహుతికి మోడీ,రేవంత్ ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

నల్లబెల్లి,డిసెంబర్ 6,ప్రభాతవార్త



అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10శాతం రిజర్వేషన్లు ఇచ్చిన మోడీ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా ద్రోహం చేసిన కారణంగానే ఈశ్వర చారి ఆత్మహూతీ చేసుకోవడం జరిగిందనీ కుమారస్వామి అన్నారు.మండల కేంద్రమైన నల్లబెల్లి అంబేద్కర్ సెంటర్లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వరచారి చిత్రపటానికి తెలంగాణ దళిత విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు సాంబయ్య,అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు,బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు కడియాల క్రాంతి కుమార్,మాటూరి హారీష్ ,బత్తిని ఓదేలుతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే జనాభా లెక్కలతో పాటు కులగణన చేసి బీసీల వాటా బీసీలకు ఇస్తామనీ 2014 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి కేంద్రంలో బీసీల ఓట్లతో అధికారంలోకి మోడీ బీజేపీ ప్రభుత్వం, గడిచిన పదకొండు ఏండ్ల నుంచి బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి,చట్టసభలో, బడ్జెట్లో,రిజర్వేషన్లు ఇవ్వకపోగా,కనీసం బీసీలకు సంక్షేమ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయకుండా బీసీలకు ద్రోహం చేయడమే కాకుండా,అగ్రకులాల పేదల పేరుతో ఈడబ్లూఎస్ రిజర్వేషన్లు 10 ఇచ్చిన మోడీ,తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన 42శాతం రిజర్వేషన్లు ఆమోదించకుండా తమ ప్రభుత్వం అగ్రకులాల పక్షపాత ప్రభుత్వం అనీ మోడీ ఋజువు చేసుకొన్నారన్నారు.బీసీల ఓట్లకోసం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ ప్రకారం అసెంబ్లీలో చట్టం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చేందుకు మోడీ ప్రభుత్వం మీదా ఒత్తిడి తేకుండా,శుక్రవారం నర్సంపేట బహిరంగ సభలో రాష్ట్ర అభివృద్ధికి ఢిల్లీనీ ఢీ కొడతా అంటున్నాడనీ,మరీ బీసీ రిజర్వేషన్ల బిల్లును సాధించడానికి ఎందుకు ఢీ కొనడం లేదన్నారు.బీసీల ఓట్ల కోసం మాత్రమే అన్ని పార్టీలు హామీలు ఇస్తూ తర్వాత బీసీలకు వెన్నుపోట్లు పొడుస్తున్నారు న్నారు. రిజర్వేషన్ల బిల్లు సాధించకముందే ఎన్నికలకు పోవడంతో పాటు, విద్య ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు రాకుండా చేసినందుకు మనస్థాపంతో ఆత్మబలిదానం చేసుకొన్న ఈశ్వరాచారి మరణం సాక్షిగా బీసీలంతా అగ్రకుల పాలకవర్గ పార్టీల కుట్రలను ఎదుర్కోవాలన్నారు.ఈశ్వరాచారి కుటుంబానికి బీసీ సంఘాలు అండగా ఉంటాయన్నారు.బీసీ రిజర్వేషన్లు సాధించడానికి అగ్రకుల పార్టీల వెనకున్న బీసీలను ఒకే వేదికపై తేవడానికి ప్రతీ బీసీ కృషి చేయాలే కానీ, ఆత్మబలిదానాలు చేసుకోకూడదనీ,రాబోయే రోజుల్లో బలమైన బీసీ ఐక్య ఉద్యమాన్ని నిర్మించి రాజ్యాధికారంలోకి రావడమే ఈశ్వరాచారికి ఇచ్చే ఘణమైన నివాళి అన్నారు.

# విలీన గ్రామాల్లో పడకేస్తున్న పారిశుద్ధం

## -చాలీచాలని వేతనాలతో కార్మికులు

## -ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి

నర్సంపేట, డిసెంబర్ 6,ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో పారిశుధ్యం లోపించి,డ్రైనేజీ వ్యవస్థ పారిశుద్ధ్య పనులు ఎక్కడికి కక్కడ నిలిచిపోతున్నాయని ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం హాజరు కోసమే ప్రతిరోజు ఉదయం 5 గంటలకు విలీన గ్రామాల్లోని కార్మికులను నర్సంపేట మున్సిపల్ అధికారులు పిలిపించుకుంటున్నారని,వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.నర్సంపేట పట్టణంలో పనులు చేయిస్తూ గ్రామాల్లోని పనులు చేయించకపోవడం మూలంగా గ్రామాల్లో ఎక్కడి పనులు అక్కడే ఉంటున్నాయని అన్నారు.అదేవిధంగా విలీన గ్రామపంచాయతీకి సంబంధించిన వాహనాలను కూడా నర్సంపేట పట్టణంలోనే వాడుతున్నారని ఈ విధానానికి స్వస్తి పలకాలన్నారు.వారికి వెంటనే వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.మున్సిపాలిటీలో విలీనం చేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపిన పాలకలు,అధికారులు నేడు గ్రామాల్లో చీకటి వాతావరణం నెలకొంది అన్నారు.ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి కార్మికుల వేతనాలు పెంచి,విలీన గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్మికులను ఆయా గ్రామాల్లోనే పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

నెక్కొండ,డిసెంబర్6,ప్రభాతవార్త



గ్రామపంచాయతీ ఎన్నికలలో పౌరులు నిర్లిప్తతను వీడి ఓటు హక్కు వినియోగించుకోవాలని,ప్రలోభాలకు లొంగిపోకుండా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ )రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి,జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (డిసిఐసి) జిల్లా కార్యదర్శులు ఈగ సత్యనారాయణ, బెజ్జంకి ప్రభాకర్ కోరారు.నెక్కొండ మండలంలో శనివారం రెవెన్యూ,పోలీసు,ఉపాధ్యాయ వర్గాలతో కలిసి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు.నెక్కొండ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజ్ కుమార్,పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రవి, నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. విలువలకు కట్టుబడిన వ్యక్తులకు పట్టం కట్టాలని,సర్పంచ్,వార్డు మెంబర్లు ఎవరు నచ్చకపోయినా ఓటు వేయకుండా ఇంటివద్ద ఉండిపోరాదని,ఖచ్చితంగా పోలింగ్ స్టేషన్ కు వెళ్లి ఖినోటాఖి కైనా తమ ఓటు వేయాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు.ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల సంఘం జారీ చేసిన టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం ప్రతినిధులు బోయిని వెంకటస్వామి,మైస వసంత,ఉపాధ్యా యులు భూలక్ష్మి దయాకర్ రమేష్ నూరజ్,శ్రీనివాసచారి,అంగన్వాడీ టీచర్లు సుజాత,సునీత,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పారదర్శకతకు ప్రాధాన్యం

## -నెక్కొండలో పరిశీలకుల తనిఖీ

నెక్కొండ,డిసెంబర్6,ప్రభాతవార్త

డిసెంబర్ 11న జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నెక్కొండ మండలం అమీన్‌పేట్ ప్రాంతాన్ని జిల్లా ఎన్నికల పరిశీలకులు బాల మాయాదేవి సోమవారం సందర్శించారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన ఏర్పాట్లు, నామినేషన్ స్క్రూటినీ, భద్రతా చర్యలు తదితర అంశాలను ఆమె సమీక్షించారు.ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ (ఎస్ఎస్‌టి)ల పనితీరును పరిశీలకులు ప్రత్యక్షంగా పరిశీలించారు.చెక్‌పోస్టుల్లో జరుగుతున్న వాహనాల తనిఖీలు, నగదు–మద్యం–బహుమతుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చేపడుతున్న చర్యలు, వీడియో రికార్డింగ్,వాహనాల నమోదు,అనుమానాస్పద వస్తువుల స్వాధీనం,పత్రాల నిర్వహణ,జిపిఎస్ ఆధారిత పర్యవేక్షణ వంటి అంశాలను పరిశీలించారు.అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన అన్ని నియమ నిబంధనలు,మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని బాల మాయాదేవి సూచించారు.ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని,ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే విధంగా సేవలు అందించాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రియల్ అధికారి నర్సింగమూర్తి, నెక్కొండ ఎంపీడీఓ లావణ్య, రిటర్నింగ్ అధికారులు,పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

## -ఎంఈఓ కొర్ర సారయ్య

నర్సంపేట,డిసెంబర్ 6,ప్రభాతవార్త




దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని నర్సంపేట మండల విద్యాధికారి కొర్ర సారయ్య అన్నారు.నర్సంపేట పట్టణంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం పిల్లలకు క్రీడలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ కొర్ర సారయ్య పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు నిరుత్సాహపడకుండా ముందుకు పోవాలని పట్టుదలతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు.వారిని తల్లిదండ్రులు ప్రత్యేకంగా చూసుకోవాలని తల్లిదండ్రులను కోరారు.దివాంగుల కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులచే బోధన చేయడం జరుగుతుందన్నారు భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాల పిల్లల బోధన టీచర్లు అనిల్ కృపాకర్, వరలక్ష్మి,రాజేష్‌తో పాటు ఎంఐఎస్ కోఆర్డినేటర్ భరత్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట,డిసెంబర్6,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలు పురస్కరించుకొని మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ఎంపీడీవో వెంకట శివానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలు గూర్చి సదరం సర్టిఫికెట్ క్యాంపులు అలవెన్స్ పొందడంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.అలాగే విద్యాశాఖ తరఫున అందిస్తున్న కృత్రిమ పరికరాలు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఫిజియోథెరపీ స్పీచ్ థెరపీ క్యాంపులను వినియోగించుకోవాలన్నారు.అనంతరం విద్యార్థులకు పండ్లు బహుమతులు అందించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ఎం.పాపమ్మ,బి. ప్రభాకర్ రావు, ఐఈఆర్పి సి.హెచ్.రాము,ఎమ్మార్సీ సీవో ఎం.అశోక్, సిఆర్‌పి స్వామి, మెసెంజర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డు సీతారాం

## ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత

## ప్రశంసించిన సీఐ, ఎస్ఐ లు.

చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



చిట్యాల పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా పనిచేస్తున్న బానోతు సీతారాం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు శనివారం 63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు కనబరిచిన హోంగార్డు లకు జిల్లా కేంద్రంలో ప్రశంసా పత్రాలు అందించారు. చిట్యాల పోలీస్ స్టేషన్ లో కోర్టు ప్రాసెస్ డ్యూటీ లో హోంగార్డు సీతారాం ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గుర్తించిన అధికారులు జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. హోంగార్డు సీతారాం ను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా అదనపు ఎస్పి నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, హోంగార్డ్స్ ఆర్ ఐ పూర్ణ, వెల్ఫేర్ ఆర్ ఐ కాశీరాం నాయక్, తదితరులు ఉన్నారు. ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న హోంగార్డు సీతారాం ను సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, ఏఎస్ఐ సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్స్, తోటి హోంగార్డ్ లు ప్రశంసించారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి

సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్.

మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కీలక సూచనలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**గ్రామ పంచాయతీ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్ విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరు తెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం 6.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా ...?లేదా...? అనేది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిస్తున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసు కోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని ఆయన హితవు పలికారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కరదీపిక లోని అంశాలను పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ జయ ప్రకాష్, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా జరగాలి.

జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల కు నిర్వర్తించా ల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించవల్సిన విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని డిఆర్ సి కేంద్రాలలో ఏలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్ సాఫీగా జరిగేలా చూసు కోవాలని సూచించారు. సెక్టార్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ సామగ్రి, పోలింగ్ కు ముందు, తర్వాత చేయాల్సి న, చేయకూడని, చెక్ లిస్ట్ పంపిణీ చేశామన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టార్ అధికారుల భూమిక చాలా ముఖ్యమని అన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కనీసం మూడు సార్లు ప్రతి పోలింగ్ స్టేషన్ వెళ్లి మౌలిక సదుపాయాలు చూసుకోవాలన్నారు. తమ తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్, పోలింగ్ స్టేషన్ నంబర్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి కనీస వసతుల కల్పన విద్యుత్తు, మంచినీటి, ఫర్నిచర్, టాయిలెట్స్, పోలింగ్ స్టేషన్ లలో సైనేజ్ లు, వీల్ చైర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, భోజన ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి న బాధ్యత మండల అధికారులదని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి రాతలు ఉండకూడదని, 100 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎలాంటి పోస్టర్లు, సామగ్రి ఉండకుండా పర్యవేక్షించు కోవాలన్నారు.డిస్ట్రిబ్యూటర్ సెంటర్ లో సెక్టార్ కు చెందిన పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ అధికారులకు సామగ్రి పంపిణీ, సెక్యూర్టీతో బ్యాలెట్ బాక్స్ లు కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరాలని తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఓటర్ల నమోదు శాతం నివేదిక పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చు పరిమితి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు, అలాగే 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల గరిష్ఠ ఖర్చు పరిమితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు అందిన విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన మార్గదర్శకాల ప్రకారం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పదవి గరిష్ఠ ఖర్చు పరిమితి.2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పెట్టే ఖర్చు 2,50,000.2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పెట్టే 1,50,000.2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడుకి 50,000.2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడుకి 30,000.జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల పుస్తకాలను సక్రమంగా నిర్వహించాలని, నిర్ణయించిన పరిమితులకు లోబడి ఖర్చు చేయాలని, ఎన్నికల నియమాలు ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలు, ఖర్చుల పరిశీలన సంబంధిత పత్రాలు సమర్పణపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామస్థాయిలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, శాంతి యుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.




## ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యం లో ఎన్నికల ప్రక్రియ పూర్త య్యేంత వరకు జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలా ల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగి పోతుందని తెలిపారు.అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించ రాదని తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## పంట పొలాలకు కాలువను పునరుద్ధరించండి



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** రామప్ప దేవాలయం అభివృద్ధి పేరుతో చిన్న సన్నకారు రైతులకు అన్యాయం చేయడం తగదని దేవాలయం పరిధిలోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతుల తెలిపిన వివరాల ప్రకారం దశాబ్దాల కాలంగా రామప్ప దేవాలయం ప్రాంగణం అవతలి భాగంలో చిన్న కాలువ ద్వారా సుమారు 75 ఎకరాల పంట పొలాలకు సాగునీరు పారేదని రైతులు తెలిపారు. అయితే రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం అని కేంద్ర పురావస్తు శాఖ అధికారులు చిన్న కాలువను పూర్తిగా పూడ్చివేశారని, రైతులు కొన్ని దశాబ్దాల కాలంగా గుడి పక్క నుండి వచ్చే కాలువ ద్వారా పంటలు పండించుకుని పొట్ట గడుపుకునే మాకు పురాసు వస్తు శాఖ అధికారులు కాలువను పూడ్చివేసి రైతులకు సాగునీరు రాకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మా నోట్లో మట్టి కొట్టి మమ్ములను బజారుకీర్చడం అధికారులకు సమంజసం కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మా పంట పొలాలకు సాగునురి అందించే విధంగా కాలువను పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మండ కో, ముషిగింపుల గోపయ్య, వీరమల్ల శ్రీనివాసరావు, కడారి మల్లేష్, భాష బోయిన రవి, బెల్లంకొండ రవి, తడక బాబు, పైడాకుల మల్లేష్, జంబుల రాజయ్య, నరసయ్య, దేవేందర్ ,మహేందర్, గాదె రాజ నరసయ్య, తదితరు రైతులు పాల్గొన్నారు

# నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి

**సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్ద రాజు గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, ప్రధాన ద్వారానికి సంబంధించిన భారీ రాతి స్తంభా లను వాటి నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలని, అవసరం అయితే అదనపు సిబ్బందిని, యంత్రాలను ఉపయోగించి పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. జాతర సమయంలో కోట్లాది మంది భక్తులు వనదేవతల ను దర్శించుకోవడం కోసం వస్తూ ఉంటారని, దర్శనానికి పంపే సమయం లో క్యూలైన్స్ అతి ముఖ్యమని, క్యూ లైన్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను పూర్తిచేయాలని ఆదేశించారు.జాతర సమీపిస్తున్న నేపథ్యంలో రహదారుల నిర్మాణం పనులలో వేగం పెంచాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన గడువులోపు అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి

**వరంగల్ జిల్లా పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్ ఐపిఎస్, ఓఎస్డి శివం ఉపాధ్యాయ ఐపిఎస్.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్ ఐపిఎస్ వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ని శనివారం వరంగల్ కమిషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రెండు జిల్లాల మధ్య పోలీసింగ్ సమన్వ యం, న్యాయ శాంతి వ్యవస్థల బలోపేతం, నేరాలు నివారణ చర్యలు, ప్రధాన అపరేషన్ల సమయంలో సమన్వయంతో పనిచేయడం తీసు కోవాల్సిన జాగ్రత్తలు భద్రతా వంటి అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా వచ్చే నెలలో జరుగు మేడారం జాతర ఏర్పాట్లు పోలీసింగ్ ట్రాఫిక్ నిర్వహణ వంటి కీలక అంశాలపై చర్చించారు. మేడారం జాతర విజయ వంతం అయ్యేలా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఎస్పి తెలియచేసారు. సైబర్ నేరాలు అన్ని వర్గాల ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు, కమ్యూనిటీ పోలీసింగ్, టెక్నాలజీ ఆధారిత దర్యాప్తు పద్ధతులు,మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి విషయాలపై చర్చ జరిగింది. ములుగు జిల్లా పోలీస్ విభాగం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు, చురుకైన పోలీసింగ్ ను కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అభినందించారు. ప్రజా భద్రత, నేర నియంత్రణ మరియు సమర్థవంతమైన పోలీస్ సేవల కోసం ఇరు జిల్లాల మధ్య పరస్పర సహకారం ఉండాలని అభిప్రాయపడ్డారు.

# మేడారంలో జిల్లా పోలీస్ బాస్ పర్యటన

**దేవాలయం పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్. భారీ రద్దీ దృశ్య భద్రతా చర్యలు ప్రవేశం నిష్క్రమణ మార్గాల నిర్మాణ పనుల పురోగతి పర్యవేక్షణ. జాతర సమయంలో పోలీస్ అత్యవసర సేవలకు అనుకూలంగా సూచనలు.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా పోలీసు అధికారి కేకన్ సుధీర్ రామనాథ్ శనివారం మేడారంలో నిర్మాణం జరుగుతున్న సమ్మక్క సారక్క దేవాలయ పునర్నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముందుగా ఎస్పి సమ్మక్క సారలమ్మల దర్శనం అనంతరం పునర్నిర్మాణ పనుల పురోగతిని వివరంగా పరిశీలించారు.మేడారం జాతర సమయంలో భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవాలయ ఆవరణలో భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలను పోలీసింగ్ అవసరాలు, అత్యవసర సేవల సమన్వయం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. పనుల నాణ్యత ,నిర్మాణ వేగం,భద్రతా ప్రమాణాలు అన్నింటిని అడిగిన ఎస్పి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉండాలని సూచించారు. మేడారం జాతర సమయంలో పోలీసులు చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలకు అనుగుణంగా సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్.పి రవీందర్ పస్రా సిఐ దయాకర్ సిసిఎస్ సి ఐ బండారి కుమార్ సీఐ శ్రీనివాస్ ఇతర ఎస్ ఐ లు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## వృద్ధురాలికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**మంగపేట డిసెంబర్6, ప్రభాతవార్త.**



మంగపేట మండలంలోని బోర్ నర్సాపూర్ గ్రామానికి కి చెందిన మూల లక్ష్మీప్రసన్న అనే వృద్ధురాలు గత కొన్ని సంవత్సరాలుగా మంగపేట యూనియన్ బ్యాంక్ పక్కన ఉన్నటువంటి మయూరి స్టూడియో ముందు కూర్చొని బ్యాంకు కు వచ్చేటువంటి కస్టమర్లు బ్యాంకు కు సంబంధించిన ఫామ్స్ ఫిలప్ చేస్తూ కస్టమర్లు ఎంతోకొంత ఇచ్చే అటువంటి డబ్బులతో జీవనం కొనసాగిస్తూ ఉంటుంది కానీ ఆ వృద్ధురాలు కూర్చొని రాయడానికి ఇబ్బందికరంగా ఉండటంతో ఈ విషయాన్ని గ్రహించిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు దాతల సహకారంతో లక్ష్మీ ప్రసన్నకి ఈరోజు కూర్చొని రాయడానికి ఒక బెంచిని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ , కార్యదర్శి బండపల్లి రవి, కోశాధికారి గగ్గూరి మహేష్, గౌరవ సలహాదారులుకోలగట్ల నరేష్ రెడ్డి, గడ్డి శ్రీనివాస్, ఇప్పాల నరేష్ , చిప్ప వెంకన్న, చిప్ప లక్ష్మీపతి, కార్యవర్గ సభ్యులు బోడ జయరాజ్,బండి లక్ష్మణ్,సుద్దమల్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యమే

**2 రూపాయలకే మినరల్ వాటర్ ప్లాంట్ మూతపడింది**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడికృష్ణారెడ్డి.**

**అభివృద్ధి కావాలంటే సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించండని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడికృష్ణారెడ్డి పిలుపు.**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త.** సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ గత 35 సంవత్సరాలు సిపిఎం సర్పంచులు గ్రామ అభివృద్ధి కోసం ఎనలేని సేవలు అందించారని అన్నారు.కానీ గత ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ గెలిపిస్తే గ్రామాన్ని రెండు ముక్కలుగా చేశారని,గ్రామంలో అశాంతి నెలకొన్నదని తెలిపారు.ఎంతో ప్రయాసలకు ఒర్చి ఏర్పాటు చేసిన రెండు రూపాయలకి మినరల్ వాటర్ అందించే వాటర్ ప్లాంట్ మూసివేసారని అన్నారు.గత సిపిఎం సర్పంచి ఆధ్వర్యంలో గ్రామంలో ఎనిమిది బోర్లు గతంలో ఉంటే ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు వాటి మరమ్మత్తులు చేపట్ట పోవడంతో పూర్తిగా ధ్వంసం అయ్యాయని, మోటార్లు పనికిరాకుండా పోయాయని తెలిపారు.అంతర్గత రోడ్లను విస్మరించారని ఆరోపించారు. వీధిలైట్లు లేక గ్రామమంతా చీకటిమంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రజల గోసని పట్టించుకోని ఈ కాంగ్రెస్ గ్రామపంచాయతీ పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.సిపిఎం పార్టీ పసర గ్రామ సర్పంచ్ అభ్యర్థి దేవేంద్ర రాజేష్ గెలిపించడం ద్వారానే గ్రామం అభివృద్ధి చెందుతుందని,సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు.గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ నిధులకు జవాబుదారీగా ఉంటుందని ప్రజల పక్షాన సిపిఎం పార్టీ అభ్యర్థి సర్పంచ్ గా నిలబడతారని,అందుకోసం సిపిఎం పార్టీ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, సర్పంచ్ అభ్యర్థి దేవేంద్ర రాజేష్ ,తీగల ఆగిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, అంబాల మురళి, క్యాతం సూర్యనారాయణ, ఉమ్మడి ఉపేంద్ర చారి, కదారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని

**డిసెంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు, కుడా చైర్మన్, డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లు హనుమకొండ డీసీసీ భవన్ లో అంబేద్కర్ చిత్రానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత పోరాటం ప్రతి పౌరుడికి మార్గదర్శకం. ఆయన రచించిన రాజ్యాంగం సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను దేశానికి అందించింది. ఈ విలువలను కాపాడడం



మనందరి బాధ్యత అని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా పని చేయడం అంబేద్కర్ చూపిన దారిలో నడిచే నిజమైన గౌరవం అని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ప్రకారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు , కార్పొరేటర్లు విజయశ్రీ రాజాలీ, మామిండ్ల రాజు, మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు .

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులర్పించిన ఎం సి పి ఐ (యు) నాయకులు

**డిసెంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

శనివారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి భారత భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎం సి పి ఐ (యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎం సి పి ఐ (యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం పోరాటం ప్రతి పౌరునికి మార్గదర్శకమని, దేశ సమగ్రతకు సామాజిక న్యాయానికి, మరియు బడుగు బలహీనవర్గాల



అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.పి.ఐ (యు) రాష్ట్ర నాయకులు కర్ర రాజిరెడ్డి, హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు చీపురు ఓదయ్య, కె. ఇంద్రారెడ్డి, కర్ర సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపరులను కఠినంగా శిక్షించాలి

### ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు

**డిసెంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతికి పాల్పడుతున్న అవినీతి అధికారులను ఉద్యోగులను కఠినంగా శిక్షి ంచాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. హనుమకొండలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ హనుమకొండ కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ ఒక పాఠశాల అనుమతులు రెన్యువల్ చేయటానికి 60 వేల రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనంతో ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ఒక కలెక్టర్ కార్యాలయంలోనే కీలకమైన అధికారి అవినీతికి పాల్పడటం, తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, సివిల్ సప్లై, పోలీస్ శాఖలలో ఏసీబీకి పట్టుబడ్డ వారి నుండి కోట్ల రూపాయల అక్రమార్జన ఆస్తులు బయటపడుతున్న నేపథ్యంలో అవినీతి నిర్మూలన కోసం ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు



రూపొందించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పాలకులు, అధికారులు, ఉద్యోగుల అవినీతితో సామాన్య ప్రజలు సమిధులవుతున్నారు కాబట్టి అవినీతి నిర్మూలనకి ప్రభుత్వాలు కఠినమైన చర్యలు చేపట్టాలి అని అన్నారు. అవినీతికి పాల్పడిన వారిని సస్పెండ్ చేయడమే కాదు ఉద్యోగాల నుండి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేసినారు. అవినీతి పాలకులు అవినీతికి వ్యతిరేకంగా అవినీతి నిర్మూలనకి చట్టాలు చేయటానికి భయపడుతున్నారని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో నరేందర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయూ నేతలను ఘనంగా సత్కరించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు

**డిసెంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

నూతనంగా ఎన్నికైన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సత్కరించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టులు గడ్డం రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్, సంగోజు రవి, టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీరాం రాంచందర్, మట్ట దుర్గాప్రసాద్ లను శాలువాలతో సత్కరించి మెమోంటో లు అందించి సన్మానించారు. యూనియన్ కు విశేష సేవలందించి నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా పదవీకాలం పూర్తి చేసుకున్న నల్లాల బుచ్చిరెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్యలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం పనిచేస్తున్న నేతలకు పదవులు రావటం



అభినందనీయమని అన్నారు. ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే. విరహత్ అలీ, రాంనారాయణ గార్ల నాయకత్వంలో రాష్ట్రంలో జర్నలిస్టుల అభ్యున్నతి కోసం కోసం పనిచేస్తున్న యూనియన్ టి యు డబ్ల్యూ జె (ఐ జె యు) మాత్రమేనని అన్నారు. క్లబ్ లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షుడు కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, జాయింట్ సెక్రెటరీలు వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు ఎండీ నయీంపాషా, విజయరాజ్, ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, నేతలు సోమనర్సయ్య,రాజేంద్రప్రసాద్, సంపత్ రావు, పాషా, తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు..

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్6**



భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజానికి శిల్పి, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళితరత్న అయిత మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళితరత్న అయిత యాకయ్య, దళిత రత్న అయిత మల్లేష్ విచ్చేసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినఘన ంగానివాళులర్పించారూఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా సభ్యులు జర్నలిస్ట్ మాచర్ల పరమేష్ మాదిగ జర్నలిస్టుల మండల అధ్యక్షులు గిద్దె ఎల్లయ్య, మెప మండల అధ్యక్షులు సోడపు శ్రీనివాస్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, ఎండి పేరోజ్ ఖాన్, వెటర్నరీ అధికారి చిలుమల్ల కృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గారె నరేష్, మైస మహేందర్, చెడుపాక నాగేష్, గిద్దె రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్



**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 6**

తెలంగాణ రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు2025 సంబంధించి రాయపర్తి మండలానికి కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించనైనది . ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అధికారులు 365 మంది అధికారులు పాల్గొన్నారు. ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీ సత్య శారద గారు సందర్శించి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి ఎన్నికలు సజావుగా జరుగుటకు సూచనలు చేయడం జరిగింది. ఇందులో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి గారు, తాసిల్దార్ లీ .శ్రీనివాస్ గారు, ఎంపీడీవో జి.కిషన్ గారు, గివీగి లు సుధీర్ బాబు, నాగేశ్వరరావు, పరమేశ్వర్, ఆచార్యులు మరియు పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

## హనుమకొండ బస్టాండ్ లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**డిసెంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హనుమకొండ ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను హాజరై అంబేద్కర్ ఫోటోకు పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారతరత్న న్యాయ కోవిధుడు రాజ్యాంగ నిర్మాత అని, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ ముందు చూపే కారణమని, దేశ సమగ్రతకు, సామాజిక న్యాయానికి, మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస ్మరణీయమని అన్నారు. అం బేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ఏ.ఓ. రవీందర్, పిఓ డి. సైదులు, హనుమకొండ బస్టాండ్ ఏటీఎం మల్లేశయ్య, ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజనల్ చీఫ్ అడ్వైజర్ ఎల్లయ్య, రీజినల్ అధ్యక్షుడు గూడెల్లి దేవేందర్, రీజనల్ కార్యదర్శి కొత్త నాగయ్య, వరంగల్ డిపో సెక్రెటరీ డి. శ్రీనివాస్. హనుమకొండ డిపో సెక్రటరీ కే. సుధాకర్, మరియు సూపర్వైజర్లు, ఎడిసిలు, బస్టాండ్ కంట్రోలర్లు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డ్స్ సేవలు ప్రశంసనీయం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ క్రైం డిసెంబర్ 6 ప్రభాతవార్త**

శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డ్స్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. 63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంగార్డ్స్ విధినిర్వహణలో రాణించిన హోంగార్డ్స్ కు ప్రశంస పత్రాలు, ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకోని నిర్వహించిన క్రీడల్లో రాణించిన హోంగార్డులకు బహుమతి ప్రధానం చేసారు. అనంతరం




కమిషనర్ మాట్లాడుతూ హోంగార్డ్స్ పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలు అభినందనీయమని, మీ సేవలను మరువమని అన్నారు. హోంగార్డ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలకు తగ్గట్లుగానే హోంగార్డ్స్ సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవ చూపిస్తోందని. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో హోంగార్డ్స్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. హోంగార్డ్ సద్వినియోగం చేసుకోవాల్సి వుంటుందని ఏరాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో హోంగార్డ్ సిబ్బంది అత్యధిక గౌరవ వేతనం ఇస్తుందని అన్నారు. ట్రాఫిక్ పోలీసులతో సమానంగా ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహించే హోంగార్డ్స్ కు 30శాతం అదనపు వేతనం, పరేడ్ అలవెన్సు వంద రూపాయల నుండి రెండు వందల రూపాయలకు పెంచడం జరిగిందని, వీటితో పాటు ఉలన్ జాకెట్లు, రెన్కోట్స్ అందించబడ్డాయని హోంగార్డ్స్ ఉచిత వైద్య సదుపాయం కల్పనకోసం ప్రభుత్వం ఆలోచన చేస్తోందని తెలియజేసారు. డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,శ్రీనివాస్, ప్రభాకర్తో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హమ్మయ్య దాహం తీరింది కథనం పై మరమత్తులు

## వార్త కథనానికి స్పందన

**వరంగల్ సిటి డిసెంబర్6 ప్రభాతవార్త**

హమ్మయ్య దాహం తీరింది అనే శీర్షికతో వార్త జాతీయ దినపత్రిక లో శుక్రవారం వెలువడిన కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు.పైప్ లైన్ లీకేజీ లను తక్షణ మరమ్మత్తులు సంబంధిత అధికారులు చేపట్టారు. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ఖిలా వరంగల్ లోని హనుమాన్ విగ్రహం వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ తో నీటి గుంతలు నిలయంగా మారింది.నగర ప్రజలకు మంచినీటిని అందిస్తున్న మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ తో కుక్కలకు,పందులకు దాహార్తి ని తీర్చే గుంతలు గా మారాయి.దానితో నగర ప్రజలకు కొత్త రోగాలు తెచ్చి పెట్టే నిలయంగా నీటి గుంతలు ఏర్పడ్డాయి.నెలల తరబడి మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ప్రజల ఆరోగ్యం పై శ్రద్ద లేదనే విషయాన్ని వార్త జాతీయ దినపత్రిక లో ప్రచురించడం జరిగింది.దానితో సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే మిషన్ భగీరథ మంచినీటి పైప్ లైన్ లీకేజీ మరమత్తులు చేపట్టారు.



# భారత రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుదాం

## కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్

**వరంగల్ సిటి డిసెంబర్6 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగం పై ప్రమాదం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని ప్రతి ఒక్కరు రాజ్యాంగ కోసం పోరాటం చేయాలని కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్ అధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఉసిల్ల కుమార్ మాట్లాడుతూడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కీర్తిప్రతిష్టలు ఆకాశం ఎత్తుకు పెరుగుతున్నాయి.ఆయన ఆశయం మాత్రం గడప దాటడం లేదని అన్నారు. అంబేద్కర్ వాదులు,మేధావులు, రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని గమనించి ప్రతి భారత పౌరుడికి భారత రాజ్యాంగాన్ని విలువలతో కూడిన అంశాలను క్షుణ్ణంగా వివరించాలి.రాజ్యాంగాన్ని కాపాడుట కొరకు ప్రతి ఒక్కరు ఐక్యంగా ఈ ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని ఉసిల్ల కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు బీ.కే. కెవిపిఎస్ నాయకులు ఇనుముల ఎలిషా,మంద రామకృష్ణ,బితి రాజేష్, గద్దల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# రెండవ రోజు కొనసాగిన అక్రమ నిర్మాణాల తొలగింపు

## ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తొలగింపు

## ఎసిపి కలీల్ వుద్దిన్

**వరంగల్ సిటి డిసెంబర్6 ప్రభాతవార్త**

వాహనదారులకు జరుగుతున్న ప్రమాదాలు దృష్ట్యా జాతీయ రహదారి వెంట ఉన్న అక్రమ నిర్మాణ షెడ్ లను,మెకానిక్ షాప్ లను,పాన్ షాప్ డబ్బులను తొలగించడం జరుగుతుందని అసిస్టెంట్ సిటి ప్లానర్ మహ్మద్ కలీల్ వుద్దిన్ అన్నారు.వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి నాయుడు పంపు ఏరియా నుండి బెస్తాం చెరువు వరకు రోడ్డు ను కొంత మేరకు ఇరువైపుల ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. దానితో జరుగుతున్న ప్రమాదాలు నివారించడానికి రేకుల షెడ్ లను,పాన్ షాప్ డబ్బులను,మెకానిక్ షాప్ లను మున్సిపల్ టౌన్



ప్లానింగ్ అధికారుల సమక్షంలో గత రెండు రోజులుగా తొలగింపు ప్రక్రియ జరుగుతుంది.గతం లో నాయుడు పంపు నుండి మామునూరు వరకు జరిగిన రోడ్డు ప్రమాద లలో కొంత మంది మరణించడం జరిగింది.రాత్రి వేలలో వైన్స్ ల ముందు,షాపుల ముందు,రోడ్డు పై వాహనాలు నిలుపడం జరుగుతుంది.దాని వలన రోడ్డు పై వెళ్ళుతున్న ప్రయాణికుల ఇబ్బందులు, ప్రమాదాలు దృష్టి లో ఉంచుకొని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ యొక్క పూర్తి అనుమతులు,ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలు తొలగింపు చెపట్టామని టౌన్ ప్లానింగ్ అధికారూలు తెలిపారు.నాయుడు పంపు సర్కిల్ నుండి బెస్తం చెరువు వరకు జాతీయ రహదారి వెంట ఆక్రమించడం వలన రోడ్డు ఇరుకు గా మారి వాహన దారులు, పాదచారులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్ద పెద్ద వాహనాలు రోడ్డు పై నిలిపివేయడం వలన జాతీయ రహదారి రోడ్డు మరింత ప్రధాన సమస్య మారుతుంది.ఆ కారణంగా అక్రమ నిర్మాణాలు తొలగింపు చేశామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**భీమదేవరపల్లి డిసెంబర్ 6ప్రభాతవార్త:**



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో అంబేద్కర్ 69వర్ధంతి ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఏల్తూరు ప్రేమ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చె ప్యాల ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ గ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగిస్తున్నారు అంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెల 18న రోజులు అహర్నిశలు కష్టపడి అతిపెద్ద లిఖితపూర్వ రాజ్యాంగాన్ని మనకు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్, జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, జగదీష్ కండి చిరంజీవి తాళ్లపల్లి ఐలయ్య కనకం వెంకటేష్ పశ్చిమగోదావరి శ్రీనివాస్ వీరస్వామి గొర్రె తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## 21 శతాబ్దపు బహుజన సంస్థ

## వరంగల్ జిల్లా ఇంఛార్జి మైదం సంజీవ

**వరంగల్ సిటి డిసెంబర్6 ప్రభాతవార్త**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలను కొనసాగిద్దాం అని మూవ్ మెంట్ 21 వరంగల్ జిల్లా ఇంఛార్జి మైదం సంజీవ అన్నారు.వరంగల్ నాయుడు పెట్రోల్ పంప్ ఆర్టీవో కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని డాక్టర్ ఈశ్వర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మైదం సంజీవ మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుటకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు.ఎన్నో అవమానాలను సైతం లెక్కచేయకుండా అణగారిన వర్గాల కోసం నిరంతరం సేవలు మరిచిపోలేమని అన్నారు. విద్యార్థులు యువకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి గా తీసుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కు అనే వజ్రాయు దాన్ని సక్రమంగా వినియోగించుకొని బహుజనులు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొని తమ బ్రతుకులు మార్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి సలీం, కలకోట్ల కుమారస్వామి, పూజారి హరిప్రసాద్,యాకూబ్,సాంబమూర్తి,రామగిరి వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్,కెడప్రసాద్,నగేష్,రాజు,నాంపల్లి కుమారస్వామి, అశోక్, పుల్లయ్య తదితరులున్నారు.



# జిల్లాలో ఎన్నికలు పూర్తయ్యేవరకు కోడ్ అమలు..!

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరిదశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికలకోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికలకోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరిదశ ఎన్నికల ప్రక్రియవరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరిదశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికలకోడ్ అమల్లోకి వచ్చిందని, చివరిదశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.




# ఎన్‌సీడీ - జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా

*జనగామ టౌన్, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ కె.మల్లిఖార్జున రావుతో కలిసి ఎన్‌సీడీ కార్యక్రమం, ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై శనివారం గూగుల్ మీట్ ద్వారా సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్‌సీడీ కార్యక్రమం మీద రివ్యూచేసి రక్తపోటు, మధుమేహం, ప్రధాన క్యాన్సర్ల స్క్రీనింగ్ పురోగతిని పరిశీలించారు. ఎన్‌సీడీ పోర్టల్‌లో డేటా అప్‌లోడ్, ఫాలోఅప్,



రిఫరల్ లింకేజీలను పరిశీలించారు. అర్హులైన ప్రజలందరికీ వందశాతం స్క్రీనింగ్ చేయాలని ఆదేశించారు. ఎబీహెచ్ఎ ఐడీ క్రియేషన్, ఇ-సంజీవని వినియోగం, డిజిటల్ రికార్డుల అప్‌డేట్‌పై సమీక్షించారు. ఫీల్డ్‌స్థాయి కార్యకలాపాలు, నివేదికలు సమయానికి పంపేలా దృష్టిపెట్టాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు మందుల నిరంతర లభ్యత ఉండాలని ఆదేశించారు. ఇతర జాతీయఆరోగ్య కార్యక్రమాలు అయిన టీబీ నియంత్రణ, కేసుల గుర్తింపు, నోటిఫికేషన్, చికిత్స అనుసరణపై రివ్యూచేసి ఎన్‌వీబీడీసీపీ మలేరియా, డెంగీ ఋతుపవన వ్యాధుల నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌సీడీ పోర్టల్, హెచ్‌ఎంఐఎస్‌లో రియల్ టైం డేటా సమయానికి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య సూచికల ఇంప్రూవ్మెంట్ కోసం సమన్వయంతో, కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

## జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శిగా హరిబాబు

*జనగామ టౌన్, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని ఓంసాయి ఫంక్షన్‌హాల్‌లో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన జనగామ జిల్లా ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనగామ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా పెద్ది హరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా పెద్ది హరిబాబు మాట్లాడుతూ జనగామ జిల్లా పెన్షనర్ల సమస్యల సాధనకై తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తానని, తనమీద పెట్టుకుని రెండవసారి కూడా తనను జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా పదవీబాధ్యతలు అప్పగించిన తోటి పెన్షనర్ల సమస్యల పరిష్కారాలను పరిష్కరించిన వారి నమ్మకాన్ని న్యాయం చేస్తానని తెలియచేశారు.



# బరిలో 83మంది సర్పంచ్ అభ్యర్థులు

## - 513మంది వార్డుసభ్యులు

*బచ్చన్నపేట, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర రెండోవ గ్రామపంచాయతి సాధారణ ఎన్నికలు 2025 రెండో విడుత ఎన్నీకల్లో భాగంగా డిసెంబరు 14న నిర్వహించే ఎన్నికల్లో బచ్చన్నపేట మండలంలో 26 గ్రామపంచాయతి సర్పంచ్ స్థానాలకు 83మంది సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులకు గాను 513మంది బరిలో నిలిచారు. శనివారం సర్పంచ్ ఎన్నికలలో బరిలోఉన్న సర్పంచ్ అభ్యర్థులకు వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు చేశారు.

- రాంచంద్రాపూర్ ఏకగ్రీవం..:

మండలంలోని రాంచంద్రాపూర్ సర్పంచ్‌స్థానం ఏకగ్రీవమైంది. సర్పంచ్ స్థానం జనరల్ కాగా, బొందుగుల వినోద్‌కుమార్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా అయ్యాడు. బొందుగుల నీరజ-సోమశేఖర్‌రెడ్డి దంపతుల కుమారుడైన వినోద్‌కుమార్ బీటెక్ హన్మకొండలో చదివి, ఉన్నత చదువులకోసం అమెరికాకు వెళ్లారు. చదువు పూర్తి చేసుకుని 2008 నుంచి 2021 వరకు అక్కడే ఉద్యోగం చేసి తిరిగి ఇండియాకు వచ్చారు. ఇక్కడే వ్యవసాయం చేసుకుంటున్నారు. గ్రామాభివృద్ధికోసం ప్రత్యేక ఎజండా తయారు చేసుకుని ఎన్నికల బరిలో నిలిచానని, తనను ఏకగ్రీవం చేసిన గ్రామ ప్రజలకు ఐదేళ్ల మంచిపాలన అందిస్తానని ఆయన తెలిపారు. అలాగే గ్రామంలో ఎనిమిది వార్డులుండగా ఒక్కొక్కరే నామినేషన్ దాఖలు చేసి ఏకగ్రీవంగా అయ్యారు.

- ఒకసర్పంచ్ స్థానం.. 35వార్డుసభ్యులు ఏకగ్రీవం..:

గ్రామపంచాయతి సాధారణ ఎన్నికలు-2025 రెండో విడుత ఎన్నీకల్లో భాగంగా డిసెంబరు 14న నిర్వహించే ఎన్నికల్లో బచ్చన్నపేట మండలంలో 26 గ్రామపంచాయతి స్దానలకు 1 సర్పంచ్ స్థానంతోపాటు 35వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మీగత అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.






# జిల్లాకేంద్రంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అంబేద్కర్ ఆలోచనలు, విలువలు దేశాన్ని ముందుకు నడిపే శక్తిగా నిలుస్తున్నాయని జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జనగామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం కేవలం ఒక గ్రంథం కాదని,



ప్రతీ భారతీయునికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం ఇచ్చే జీవన విధానం" అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆలోచనలు, విలువలు ఈరోజు కూడా దేశాన్ని ముందుకు నడిపే శక్తిగా నిలుస్తున్నాయన్నారు. అనంతరంనియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, దళిత-బహుజన అభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం కాంగ్రెస్ పార్టీ ఆత్మలోభాగం వారి ఆశయాలను పరిరక్షించడం మా బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణరెడ్డి, వంగాల కళ్యాణి, మేడ శ్రీనివాస్, బడికే ఇందిర, లొక్కుంట్ల ప్రవీణ్, ఉడత రవి యాదవ్, మేకల సమ్మయ్య, వంగాల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జాయ మల్లేశం, వేమల్ల పద్మ, జక్కుల అనిత వేణు తదితరులు పాల్గొన్నారు.

- బచ్చన్నపేటలో..:

బచ్చన్నపేట మండలకేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఉపాధ్యక్షులు మల్యాల బాలనరసయ్య అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమల యాదగిరి. రిటైర్డ్ ఉపాధ్యాయులు మంచాల వెంకటయ్య. తేలుకంటి శ్రీనివాస్. పంబాల మల్లేష్, సనాది క్రాంతికుమార్, కక్కర్ల గణేష్, మల్యాల హరికుమార్, కామిడి సిద్ధారెడ్డి, నవీన్, ఎండి.షాప్‌ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

- నర్మెటలో..:

అంబేద్కర్‌యూత్ ఆధ్వర్యంలో నర్మెట మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు గడ్డంక్రాంతి, గడ్డం మహేష్, బండ విజయ్, ఖాతా పవన్ కళ్యాణ్, ఏనుగుల వెలంగిని, కొంపల్లి సురేష్, పులి రాజు, గడ్డం మహేష్, గడపురం శశిరత్, ఏనుగుల రాజు, విగ్రహదాత బైరోజు భద్రమ్మ, ఇమ్మడి శ్రీనివాసరెడ్డి, ఎండి. గౌస్, ప్రజ్ఞాపురం అంజయ్య, నక్కల రవి, మేకల రమేష్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ ఆధ్వర్యంలో గంగం నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణ, కళ్యాణమురళి, అంజయ్య, గోపగోని శ్రీధర్, ప్రజ్ఞాపురం శ్రీధర్, రామకృష్ణ దేవలపల్లి భాగ్యలక్ష్మీ, తీగుళ్ల భూపతిరెడ్డి పాల్గొన్నారు.

# ఒగ్గు కళాకారుల సంఘం మండల కమిటీ ఎన్నిక

*రఘునాథపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలం ఒగ్గు కళాకారుల సంఘం కమిటీని ఎన్నుకున్నారు. కోడూరు గ్రామంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా కోడూరు గ్రామానికి చెందిన గొరిగే రాములు, బాణజీపేట గ్రామానికి చెందిన ఉపాధ్యక్షులు గొరిగే బీరయ్య, గౌరవ అధ్యక్షులుగా కల్లెపల్లి యాదగిరి, కోశాధికారిగా కౌడే యాకయ్య, ప్రచార కార్యదర్శి గొరిగే పవన్ కళ్యాణ్, సంయుక్త కార్యదర్శిగా గొరిగే ఉపేందర్ తదితరులు ఎన్నికయ్యారు.



# అంబేద్కర్‌కు నివాళులర్పించిన రాణా

నర్సంపేట,డిసెంబర్ 6,ప్రభాతవార్త

భారత రాజ్యంగా నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయున్ని స్మరించుకుంటూ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించారు.

ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యంగా రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు.ఈ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఒకటే అని,కులాల అసమానతలు లేకుండా అందరికీ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారు.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,జిల్లా నాయకులు కునమల్లా పృథ్వీ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్,సూత్రపు సరిత,తాళ్లపెల్లి రాము,ఈర్ల నాగరాజు,అచ్చ దయాకర్,పల్లకొండ శ్రీను,పట్టణ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో... :** స్థానిక అంబేద్కర్ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి శనివారం పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ ఛైర్మన్ రావుల హరీష్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ



చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటి ఛైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి ,బొమ్మెరాబోయిన రమేష్ ,యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి ,చల్లా పాపిరెడ్డి రావుల మధుకర్ రెడ్డి, మెరుగు విజయ్ ,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, కక్కెర్ల నాగయ్య ,ఇదునూరి ప్రభాకర్, గంధం సుధాకర్, రామరాపు రాము, లైశెట్టి వినయ్ ,బత్తుల సుబ్బారెడ్డి, ముఖ్వా వెంకటేశ్వర్ రెడ్డి, మ్నోట కిట్టు, గట్ల వరుణ్, ఇటికల సంజీవ, దుర్గల అశోక్, జెండా రవి తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో.... :** మండల కేంద్రమైన నల్లబెల్లిలో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్,మాజీ ఎంపీపీ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి,బానోతు సారంగపాణి,మాజీ సర్పంచ్ నానెబోయిన రాజారాం,అణగారిన వర్గాలఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు నాయకులు పరికి రత్నం, మాజీ ఎంపీటీసీలు జన్ను జయరాజు, వైనాల వీరాస్వామి,నాగెళ్ళి ప్రకాష్,నాగెళ్ళి బాబు మాటూరి హారీష్,తంగెళ్ళవేణు,పరికి పవన్,మనుగొండ సూర్యపవన్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న అన్నారు అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు.అలాగే ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు మూలకారకుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, సొసైటీ ఛైర్మన్ మురహరి రవి,మాజీ కోఆప్షన్ మెంబర్ రఫీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, జున్నుతుల మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కుమారస్వామి,ధరావత్ శ్రీను,మాజీ సర్పంచులు కుండే మల్లయ్య,గుగులోతు లాలు, భూక్య కిషన్, రాస మల్ల సతీష్. రాములు తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ బరిలో రేషన్ డీలర్

చెన్నారావుపేట,డిసెంబర్6,ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో పాత ముగ్ధంపురం సర్పంచ్ అభ్యర్థి బీసీ జనరల్ రిజర్వ్ కావడంతో సర్పంచ్ అభ్యర్థిగా రేషన్ డీలర్ ఆకుల మనోర స్వామి కవిత ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 28 సంవత్సరాల నుండి రేషన్ షాపు నడుపుతున్నాను.మాకు నామ మాత్రపు కమిషన్లతో జీవనాన్ని సాగిస్తున్నామన్నారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. 28 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్నాము.అయినా కూడా పార్టీ టికెట్ను మూడు పార్టీలు మార్చిన వారికి డబ్బున్న వారికి ఇవ్వడం జరిగింది.కావున ప్రజలు గమనించి మమ్ములను ఆశీర్వదిం చాలని కోరుకుంటున్నామన్నారు.

# ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గద్దు

ఖానాపురం,డిసెంబర్6,ప్రభాతవార్త



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో ప్రధాన్యమైనదని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రఘుపతి,ఎంపీడీవో అధ్వయితలు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్,ఎంపిడిఓ కార్యాలయంలో వరంగల్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య చైతన్య కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుచు ఓటర్లు అందరూ ప్రలోభాలకు గురి కాకుండా స్వచ్ఛంధంగా,స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. వినియోగదారుల మండల కన్వీనర్ లక్ష్మయ్య మాట్లాడుచు ప్రజలందరూ ఈ గ్రామ పంచాయితీ ఎన్నికలలో వంద శాతం ఓటింగ్ లో పాల్గొని ఓట్లు వేసి గ్రామాభివృద్ధికి పాటుపడే నిజమైన ప్రజా సేవకులను ఎన్నుకోవాలని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, జిల్లా ఫుడ్ అడ్వైసర్ కమిటీ మెంబెర్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఎస్సి, ఎస్టీ వినియోగదారుల కన్వీనర్ బోయిని వెంకటస్వామి, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ మైస వసంత, వెంకట్ రామ నర్సయ్యా, ఎంపిఓ సునీల్ కుమార్ రాజు, వనమ్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనతో నర్సంపేటకు ఒరిగిందేమీ లేదు

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట,డిసెంబర్ 6,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనతో నర్సంపేటకు ఒరిగిందేమీ లేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్ది మాట్లాడుతూ నర్సంపేటను ఏమి అబివృద్ధి చేశారని విజయోత్సవ సభ పెట్టారన్నారు.నిన్న ముఖ్యమంత్రి హెలిపాడ్ ల్యాండింగ్ రాజుపేట ఏరియా ఎన్నికల కోడ్ విరుద్ధంగా ఉన్న మేము కంప్లైంట్ చేయలేదన్నారు.అడుగడుగున ఎన్నికల నియమావళి ఉల్లంఘించారు.మొదటిసారి ముఖ్యమంత్రి వస్తున్నాడు అని ఎమ్మెల్యే కాంప్రమైజ్ అయినందుకు నర్సంపేట రెండేళ్లుగా అభివృద్ధిని ఎండబెట్టరన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఎప్పుడైనా ఏం ప్రకటిస్తారో అని ఆశతో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు కానీ



గాడిద గుడ్డు తప్ప ఏమీ లేదన్నారు. కేవలం సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల ప్రచారం కోసమే ముఖ్యమంత్రి స్థాయిలో మొట్టమొదటిసారి దిగజారి వచ్చినటువంటి వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికలు వార్డు సభ్యులు ఎన్నికలు ఎన్నికలను ఎదుర్కోనే సత్తా స్థానిక ఎమ్మెల్యేలకు లేదా అన్నారు. పార్టీ గుర్తులు ఉంటే తప్ప ప్రత్యక్షంగా ప్రచారం లేని ఎన్నికలు,ఎన్నికల కమిషన్ రేవంత్ రెడ్డికి ఏజెంట్ గా పనిచేస్తున్నట్టు ఈ పర్యటన ద్వారా స్పష్టమైంది. మెడికల్ కాలేజ్ శంకుస్థాపన రెండోసారి చేయడం సిగ్గుచేటు, మెడికల్ కాలేజ్, హాస్పిటల్ నేనే పూర్తి చేశానని సభలోఎమ్మెల్యే చెప్పడం విడ్డూరమన్నారు.మీ అందరికీ తెలుసు నర్సంపేటకు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడే రింగ్ రోడ్డు ప్లాన్ చేసిన,ఐదు కోట్ల రూపాయలు ఇచ్చిన టెండర్లు అయిపోయింది మీరే ఆపినారు.నర్సంపేటకు వచ్చింది ఏంటి,ప్రజా పాలన రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలు అన్నారు.నర్సంపేట నియోజకవర్గ రైతులకు సంబంధించిన సబ్సిడీ యంత్రాలు దిక్కులేదు,వరి,మొక్క జొన్న,పంటలు మన ప్రాంతం లో దాదాపు నష్టపోయాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్లు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

చెన్నారావుపేట,డిసెంబర్ 6,ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో బాధిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన పింగిలి రాజు తల్లి ఇంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్,మండల పార్టీ అధ్యక్షుడు బాల్నేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

**-జిల్లా ఎన్నికల అధికారిని బాల మాయ దేవి**

చెన్నారావుపేట,డిసెంబర్6,ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారిని బాల మాయ దేవి అన్నారు.మండలంలో మూడో విడత ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా అధికారిని మండలంలోని జల్లి ఎన్నికల కేంద్రాన్ని శనివారం



సందర్శించారు.ఎన్నికల ఏర్పాట్లు తీసుకోవలసిన చర్యలు ఎలా ఉన్నాయో పరిశీలించారు.ఎన్నికలవేళ మద్యం నగదు ఇతర వస్తువులు తరలించే అవకాశం ఉందన్నారు.దీంతో సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి క్షణం ఉందిగా ఉంచాలన్నారు. స్టాటిక్స్ బృందం పని తీరును పరిశీలించారు.అలాగే మండల స్థాయి అధికారులకు దీనిపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ అధికారి నరసింహమూర్తి,ఎంపీడీవో వెంకట శివానంద్, తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన జిఎం

భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త

వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ క్రీడలలో భాగంగా భూపాలపల్లి ఏరియా, రామగుండం 3 లను కలుపుకొని క్రికెట్ రీజినల్ మీట్ పోటీలను శనివారం రోజున సింగరేణి కృష్ణ కాలనీ గ్రౌండ్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ .... డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ క్రీడలు సింగరేణి సంస్థలో ప్రతి ఒక్కరిలో ఒక సెలబ్రేషన్ లాగా నిలుస్తాయన్నారు . క్రీడలు మనందరిలో మానసిక ఉల్లాసం, సానుకూలతను నింపుతాయి. మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ, టీమ్ వర్క్ ను వికసింపజేస్తాయి. నేటి ఆధునిక జీవన విధానంలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోసం క్రీడల పాత్ర మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. సింగరేణి సంస్థలో ప్రతి ఏడాది లాగే ఈ



క్రీడలను నిర్వహించడం ఆనందకరం. ఉద్యోగులు చెడు వ్యసనాలకు దూరంగా వుండి, క్రీడలు రోజు వారి మన కార్యకలాపాలలో భాగం చేసుకోవాలని సూచించారు.మనం ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు, పాల్గొనే ఉద్యోగులకు, అభినందనలు తెలియజేశారు. అలాగే ఇటీవల జరిగిన కోల్ ఇండియా కబడ్డీ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారులు శ్రీనివాస్ రెడ్డి, భానోత్ రమేష్, గణేష్ లను ఈ సందర్భంగా వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ , క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్ కుమార్ , గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచి నాయకులు బొడ్డు అశోక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, భూపాలపల్లి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య , తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు రక్షణ కల్పించిన మహనీయుడు

**బి.ఆర్ అంబేద్కర్ వారి ఆశయాలను యువత కొనసాగించాలి**

**భూపాలపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి**

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర, డిసిసి అధ్యక్షుడు కరుణాకర్**

భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త



బడుగు, బలహీన వర్గాలకు భారతదేశంలో రక్షణ కల్పించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... కుల, మత బేధం లేకుండా ప్రతీ ఒక్కరూ సమానమేనని దిశా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అహింసా మార్గాన్ని ఎంచుకొని పరిపాలన వ్యవస్థను మార్చడంతో పాటు సమానత్వంపై ప్రత్యేక శ్రద్ధ చూపించారన్నారు. దేశంలోని అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించారన్నారు. గ్రామాల్లో కుల, మత అనే బేధాలు లేకుండా అందరూ సమానమే అనే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. భారతీయులకు ఆరాధ్యుడు బీ.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత భారతదేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవాన్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ,కేంద్ర కమిటీ కార్యదర్శి పి రాజేందర్ పలువురు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామప్పకాలనీ లో ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే

భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త

ఈ నెల 11వ తేదిన జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో భాగంగా గణపురం మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీ నుండి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దాసరి సునీత రవీందర్, 10వ వార్డు అభ్యర్థిగా కొండి కుమార స్వామి తరుపున మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు 10వ వార్డు రామప్ప కాలనీలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర ఇంటింటికి తిరుగుతూ సర్పంచ్ అభ్యర్థి సునీత రవీందర్ గారి బ్యాట్ గుర్తుకు, 10వ వార్డు అభ్యర్థి కొండి కుమారస్వామి గౌను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**సాయిఈశ్వరచారి చిత్ర పటం వద్ద మౌనం పాటించి నివాళులార్పించిన గండ్ర**

భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహాన్నికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతరం 42!! బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని అమరుడు సాయి ఈశ్వర చారి చిత్ర పట్టం వద్ద మౌనం పాటించి, నివాళులార్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,అసమానతలు లేని సమాజం కోసం వారు చేసిన పోరాటం మరువలేనిది. వారి స్ఫూర్తి ప్రస్తుత, భవిష్యత్ తరాలకు అందించేలా కేసీఆర్ గారు రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి, 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పారు. బాబా సాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. 42!! బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ సాయి ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకొని స్వర్గస్థులయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి బీసీలకు 42!! రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.లేదంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిసి కులాలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్స్

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ఇండ్ల స్థలాల సాధనకై జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 15వ రోజుకు చేరుకున్నాయి.. ఈ శిబిరానికి భూపాలపల్లి మున్సిపల్ టిఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ యాదవ్, రాష్ట్ర హెల్త్ సెక్రటరీ సామల శ్రీనివాస్ పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు త్వరగా పరిష్కరించకుంటే త్వరలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడారు..

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గొర్లవీడులో అంబేద్కర్ 69 వర్ధంతి

భూపాలపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్ గారికి 69 వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహనికి మాజీ ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ పిఎసిఎస్ చెర్మన్ మందల సాగర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మందల రవీందర్ రెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాజుల రవీందర్, బీసీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ అమృత అశోక్ కురుమ, మండల ప్రధాన కార్యదర్శి బోనగాని రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గౌడ మహేష్, కౌటాం లక్ష్మయ్య, గ్రామ అధ్యక్షులు బండి శ్రీనివాస్, శోషల్ మీడియా ఇంచార్జ్ మేకల అశోక్, జిల్లా నాయకులు పిన గాని నరసయ్య , నలిమెల తిరుపతి, దళిత నాయకులు సిరికొండ సునీల్, గుర్రం రాజ్ కుమార్, ఇనిగాలా అరుణ్, ఆకునూరి అనిల్, మంద పవన్ కుమార్,యూత్ అధ్యక్షులు బంగారు శంకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు పూర్తిగా అమలు చేయాలి

**సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్**

భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని కొమరయ్య భవన్ లో నిర్వహించుకోవడం జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ కమిటీ సభ్యులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాదని మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి ఆర్ఎస్ఎస్ తో కలిపి కుట్ర చేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం పట్ల పౌరులు అందరు అవగాహన చేసుకోలని కోరారు. భారతరత్న అంబేద్కర్ కృషితోనే రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛగా మాట్లాడే హక్కు, ప్రశ్నించే హక్కు, నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు, అందరికీ ఓటు హక్కు, పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ,రాజకీయ హక్కులను తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ కృషి వల్లనే ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి మైనారిటీ వర్గ ప్రజలకు న్యాయం చేకూరిందని తెలిపారు. అంబేద్కర్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, యాదగిరి, ఎండి అస్లాం, పీక రవి, గోలి లావణ్య, పొనగంటి లావణ్య, పల్లెర్ల రజిత, పెద్దమాముల సంధ్య, మట్టి నాగమణి, మేద్రపు సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



# వైద్యశాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో శనివారం డియంహెచ్‌వో బి.రవిరాథోడ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతర డ్యూటీలు, జాతరలో వైద్య శిభిరాల ఏర్పాటు, అంబులెన్స్‌లు ,త్రాగునీటి సౌకర్యాలు,శానిటేషన్ ఏర్పాట్లపై సమీక్షించారు. జనరల్ ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్ సెంటర్, అసంక్రమిత వ్యాదుల నియంత్రణ క్లీనిక్‌ని సందర్శించారు. ఏఎన్‌సి సందర్శనాల వివరాలను ఎంసిహెచ్ పోర్టల్, హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో సమయానికి పూర్తిగా నమోదు చేయడం జరుగుతుందన్నారు.




కీటకజనిత వ్యాదుల నియంత్రణలో భాగంగా డెంగ్యూ మలేరియా, సీజనల్ వ్యాదులు అదుపులో ఉన్నాయని అన్నారు. అసంక్రమిత వ్యాదుల నియంత్రణపై హైపర్‌టెన్షన్, షుగర్, హృద్రోగాలు, క్యాన్సర్, కిడ్ని సంబందిత సమస్యల కోసం ఏర్పాటు చేసిన ఎన్‌సిడి క్లినిక్స్ పనితీరును సమీక్షించారు. మద్యపానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐఈసి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. క్షయవ్యాది నియంత్రణ కార్యక్రమం జిల్లాస్థాయిలో టిబి కేసుల నమోదు, ఫాలోప్, చికిత్స పూర్తిచేసే శాతాలను పరిశీలించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, విజయ్, శ్రావణ్‌కుమార్, ప్రత్యూష, పురుషోత్తం, శారధ, రామకృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమనగల్ పాఠశాలను సందర్శించిన డిఈవో

**మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్6,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ శనివారం మండలంలోని అమనగల్ ఎంపిపిఎస్, జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రైమరీ, విద్యార్థుల అభ్యసన సామార్థ్యాలను, మధ్యాహ్న భోజన తయారిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని, ప్రతి ఒక్కరు 80నుండి90శాతం మార్కులు సాదించేలా ప్రణాళిక ప్రకారం వార్షిక పరీక్షలకు సన్నదం చేయాలన్నారు.

## సారాయి అమ్మినా, తయారుచేసిన కఠిన చర్యలు

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్6,ప్రభాతవార్త:**




సారాయి అమ్మినా, తయారుచేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టణ సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని భవానినగర్ తండాలో ఏర్పాటు చేసిన అవగాహన సారాయి వలన కలిగే అనార్ధాలపై అవగాహన కలిగించి తండావాసులతో ప్రమాణం చేయించారు. ఇకపై ఎవరైనా సారాయి అమ్మినా, తయారుచేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి

**బయ్యారం,డిసెంబర్6,ప్రభాతవార్త:**

బయ్యారం మండలంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మూల మధుకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించడానికి ప్రతి గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, మధు, సంజీవరెడ్డి, వెంకటనారాయణ, బాబురావు, వెంకటపతి, వెంకన్న, నాగేశ్వరరావు, కవిత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ గుర్తుకు ఓటేద్దాం బానోత్ స్వామిని గెలిపిద్దాం

**బయ్యారం,డిసెంబర్6,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని నారాయణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బానోత్ స్వామి పోటీలో నిలిచారు. గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ వ్యవసాయంలో రైతులకు సూచనలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తూ నారాయణపురం గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని నా జీవితం గ్రామానికి అంకితం అన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా త్వరితగతిన పరిష్కరిస్తానన్నారు. నారాయణపురం సర్పంచ్ ఎన్నికల్లో నా గుర్తు ఫుట్‌బాల్‌పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామ అభివృద్ధిలో ముందు ఉంటానని నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## బయ్యారంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**బయ్యారం,డిసెంబర్6,ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరికి సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమన్యాయంతో రాజ్యాంగంలో పొందుపర్చిన భారత రాజ్యాంగ పిత డాక్టర్ బి.అంబేద్కర్ అని కొనియాడారు. నర్సయ్య, ఉపేందర్, అలెగ్జాండర్, ప్రశాంత్, రాజశేఖర్, కృష్ణ, ఎల్లయ్య, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**బయ్యారం,డిసెంబర్6,ప్రభాతవార్త:**

మండలంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బయ్యారం ప్రధాన రహదారి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడని ఆయన చేసిన కృషి ఏనలేనిదని, నేడు సమాజంలో అంటరానితనం, అసమానతలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలసి జీవిస్తున్నారంటే దానికి కారణం అంబేద్కర్ పోరాట ఫలితమే అన్నారు. అంబేద్కర్ కలలు గన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, మధు, నరేందర్, శ్రీను, సంపత్, రమేష్, వెంకన్న, నిర్మల, నర్సయ్య, ఉపేందర్, వినయ్‌బాబు, సంపత్, వెంకటపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-జిల్లా ఎస్పి శబరీష్**

**గార్ల,డిసెంబర్6,ప్రభాతవార్త:**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. శనివారం గార్ల నిర్మల హైస్కూల్లో రాష్ట్రస్థాయి అండర్ 19బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్-2025 క్రీడా పోటీల్లో ఎస్పితో పాటు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిపోర్టు అసిస్టెంట్ మేనేజర్ జి.వెంకన్న హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అన్నారు. ఉమ్మడి పది జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, సీఐ రవికుమార్, ఎస్సై సాయికుమర్, శ్రీను, వెంకన్న, సత్యనారాయణ, ఐలయనయ, పద్మ, హరి, పవన్, శేఖర్, శంకర్, శివ, మంగిలాల్, బుచ్చియా, కుమారస్వామి, రమణ, ప్రతాప్‌రెడ్డి, జ్యోతి, రవి, ప్రవీణ్, నరేష్, సురేందర్, శివకృష్ణ, స్మిత, అన్సలిన్, నాగమాల, జోబి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల దృష్ట్యా జిల్లాలో పటిష్ట బందోబస్తు

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్6,ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాలు, ఆర్.ఐ అడ్మిన్ అనిల్ సూచన మేరకు పట్టణ సీఐ మహేందర్‌రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై షాకీర్‌తో కలసి జిల్లాలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం మసీదులు, దర్గాలు, తొర్రూరు బస్టాండ్, నెహ్రూసెంటర్, మదర్‌థెరిస్సాసెంటర్, బస్టాండ్ పరిసరాలు, ప్రముఖ దేవాలయాలు, రైల్వే స్టేషన్ ఫ్లాట్‌ఫారాల వద్ద బాంబ్‌స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో బాంబ్‌స్క్వాడ్ సిబ్బందితో పాటు డాగ్ హ్యాండ్లర్, బ్లూకోట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మీడియా సెంటర్‌ను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్6,ప్రభాతవార్త:**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను శనివారం గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు మధుకర్‌బాబు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు ప్రసారమయ్యే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికలకు సంబందించి వస్తున్న వార్త కథనాలను శ్రద్ధగా పరిశీలించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం గమనిస్తూ ఉండాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్‌కు తెలిపారు. ఆయన వెంట రాము, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.



## అక్రమ దందాతో వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవు

### -ఎస్సై వంశీకృష్ణ

సంగెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

. శుక్రవారం తెల్లవారుజామున ఎస్సై వంశీకృష్ణ తన సిబ్బంది కిషోర్, నవీన్ లతో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో దొంగ చాటు దారుల గుండా ఇసుక ట్రాక్టర్ వర్ధన్నపేట, ఇల్లందుల నుండి గవిచర్ల గ్రామ వైపు



చేరువలోకి రాగానే పెట్రోలింగ్ లో ఉన్న ఎస్ఐ కి ఇసుక ట్రాక్టర్ తారాసపడడంతో తక్షణమే ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ను డ్రైవర్ను అదుపులోకి తీసుకొని పిఎస్ కు తరలించి ట్రాక్టర్ను సీజ్ చేశారు. డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం ఇసుకనే కాకుండా మట్టి, మొరం లాంటివి అక్రమ దందాతో వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇందులో ఎలాంటి పైరవీలకు తావు లేదని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కేసు నమోదు చేస్తానని ఆయన తెలిపారు. సొంత గృహాలకు గాని ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లకు గాని అక్రమంగా మొరం మట్టి తరలించవద్దని అట్టి వాటిని అనుమతులు తీసుకొని వాడుకోవాలని అనవసరంగా అక్రమ దందా చేసి కేసుల పాలు కాకూడదని ఆయన హితువు చెప్పారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించండి

### -మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, డిసెంబర్ 6, ప్రభాతవార

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. సంగెం మండల పరిధిలోని గవిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో



చేరారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు తీరుతనులపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో పల్లె ప్రగతిలో గ్రామాలలో అభివృద్ధి చేసిన పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అడగాలని ఎలాంటి ఒటమితో భయం లేకుండా నిర్భయంగా ప్రజల్లోకి వెళ్లి గత ప్రభుత్వ పనుల అభివృద్ధిని వివరిస్తూ ఓటు అడిగే సత్తా ఉందని ఆ సత్తా తోనే ఓట్లు వేయించి సర్పంచులను వార్డు మెంబర్లను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కర్నూరి శ్యామ్, రాయపూరి మహేష్, వక్కల సందీప్, బి పవన్, ఎం సతీష్, ఎండి సోను, కే మహేష్, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ధోనికల రామా శ్రీనివాస్, నాయకులు కే కరుణాకర్, ఎండి గౌస్ పాషా, కే సతీష్, రఘు, ఎండి అంజాద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జంతు శాస్త్ర విభాగ బిఓఎస్‌గా జి.షమితా

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 6 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలుగా జంతు శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య జి.షమితా ను రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆమోదంతో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆచార్య షమితా ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ నుంచి బాధ్యతలు స్వీకరించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు షమితాను అభినందించారు.

## వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు..

### -పలిమెల ఎస్సై జే.రమేష్

### -కేజీబీవి పలిమెలలో సైబర్ క్రైం పట్ల అవగాహన

మహదేవపూర్(పలిమెల), డిసెంబర్ 6, ప్రభాతవార్త

'ఫ్రాడ్ క ఫుల్ స్టాఫ్' ఆరు వారాల సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మొదటి వారంలోని 'సైబర్ సారథి'లో భాగంగా నేడు పంకెన కేజీబీవీ పాఠశాలలో పలిమెల ఎస్సై జే.రమేష్ 70 మంది విద్యార్థినీలకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించడంతో పాటు



విద్యార్థినులచే 'నేను నా వ్యక్తిగత సమాచారాన్ని అజాగ్రత్తగా ఇతరులతో పంచుకోనని, ఆన్‌లైన్లో తెలియని లింకులు నొక్కడం లేదా అనుమానాస్పద ఫోన్ కాల్ లకు స్పందించనని, ధ్రువీకరణ లేకుండా ఆన్ లైన్ లో ఎవరికి డబ్బు బదిలీ చేయనని, సైబర్ స్మార్ట్ గా ఉండి సైబర్ అవగాహనను పంచి, సైబర్ సురక్షి త తెలంగాణను నిర్మిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానుఖిళి అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా 1930 హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, తక్షణమే ఫిర్యాదు చేస్తే పొందే ప్రయోజనం (పీటహెచ్), రోజుకు ఎంత కాల్స్ అందుతున్నాయి, రోజుకు ఎంత మొత్తం నష్టం జరుగుతోంది, ఏఐ చాట్‌బాట్/ఏఐ ఏజెంట్ ఉపయోగించి రిపోర్టింగ్ సమయాన్ని ఎంత వరకు తగ్గించవచ్చు అను పలు అంశాలపై విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయినీలు, సివిల్, టీజీఎస్పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి..

### -సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవు

### -మహదేవపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు

### -బెగులూర్ గ్రామంలో ప్రజలతో అవగాహన సమావేశం

మహదేవపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మహాదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 17న నిర్వహించనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డుల ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని బెగులూరు గ్రామంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఎన్నికల సమయములో వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, సోషల్‌మీడియా లపై రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇంస్టాగ్రామ్, మొదలైన సోషల్ మీడియా వేదికల్లో ఒక వర్గం మీద మరొక వర్గం రెచ్చగొట్టే/ ద్వేషపూరిత/వర్గ వైషమ్యాలు రేకెత్తించే వాక్యాలు, పోస్టులు, వీడియోలు పెడితే పెట్టిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అదే విధంగా వాట్సాప్ గ్రూప్స్‌లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్లపై కూడా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు కె.పవన్ కుమార్, సాయి శశాంక్, పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## నామినేషన్ పత్రాల పరిశీలన పూర్తి

చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త

స్థానిక ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అధికారులు శనివారం చేపట్టారు. మొత్తం 10 నామినేషన్ కేంద్రాల్లో 30 గ్రామపంచాయతీలో, 258 వార్డు స్థానాలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించినట్లు ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ తెలిపారు. వాటిని పరిశీలించిన అనంతరం 30 గ్రామాల సర్పంచ్ స్థానాలకు 179, అలాగే 258 వార్డు స్థానాలకు 683 నామినేషన్లు ఉన్నాయన్నారు. కాగా ఈనెల 7న నామినేషన్లపై అభ్యంతరాలు స్వీకరిస్తామని, 8న అభ్యంతరాల పరిశీలన, 9న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రదర్శిస్తామన్నారు.

## అంబేద్కర్‌కు నివాళ్ళు అర్పించిన జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి ఉపాధ్యాయులు

పర్వతగిరి,డిసెంబర్6,ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పర్వతగిరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పాఠశాల వదిలిన అనంతరం సాయంత్రం 5 గంటలకు పర్వతగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జెడ్‌పిహెచ్ ఎస్ పర్వతగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ అస్పృశ్యత అంటరానితనాన్ని నిర్మూలించడానికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.దృఢమైన రాజ్యాంగాన్ని ఈ దేశానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోనిక,పరుషరాములు, అనిల్,రమేష్ బాబు,ప్రశాంత్,శ్వేత,సరిత ఎమ్మర్సీ సీఓ జయరాజ్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అవినీతి రెవెన్యూ అధికారి వెంకట్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలి

### -ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొ.వెంకట్ నారాయణ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 6 ప్రభాతవార్త :

అవినీతి రెవెన్యూ అధికారి వెంకట్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ డిమాండ్ చేశారు. కంచె చేను మేసినట్లుగా వెంకటరెడ్డి ఏ పదవిలో



ఉన్నాగాని కోట్లాది రూపాయలు అవినీతి చేసి ఆ న ౦ ౦ ౦ ౦ కూడబెట్టుకున్నారన్నారు. ఆయన ఆస్తులు, బినామి ఆస్తులను కూడా జప్తు చేసుకోవాలన్నారు. అవినీతి అధికారులను పట్టించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. అవినీతి అధికారులను త్వరత్వరగా శిక్షించడానికి కావలసిన చట్టాలను తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రొ.కూరపాటి వెంకట్‌నారాయణ కోరారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఇగ్నైట్ ఎగ్జిబిషన్‌లో వెల్ది మోడల్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*రఘునాథపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో రాష్ట్రస్థాయి సైన్స్ ఇగ్నైట్ ఎగ్జిబిషన్ రెండురోజులపాటు జరిగిన ఎగ్జిబిషన్లో రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులు పాల్గొని



తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో శ్రావణ్ వాటర్ లెవెల్ ఇండికేటర్ ఎగ్జిబిట్ చేయగా, అక్షయ్ కుమార్ రేయిన్ అలర్ట్ సిస్టం బై ఆర్డినో ప్రదర్శించారు. ఇగ్నైట్ ఎగ్జిబిషన్లో శ్రావణ్, అక్షయ్ కుమార్ ప్రతిభని పలువురు రాష్ట్రవిద్యాధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ అండ్ ఇన్నోవేటివ్ ఎగ్జామ్స్ వల్ల విద్యార్థికి అవుట్ ఆఫ్ ది బాక్స్ ఆలోచించే అవకాశం లభిస్తుందన్నారు. అలాగే పిరియాడికల్‌గా వెల్ది ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న రోబోటిక్ తరగతులు విద్యార్థులు ఇన్నోవేటివ్, టెక్నికల్‌గా నాలెడ్జ్ పెంచుకోవడానికి ఉపయోగపడుతున్నాయన్నారు. విద్యార్థులకు గైడ్ టీచర్లుగా వ్యవహరిస్తున్న సౌజన్య ప్రియ, పార్వతి, వసంత మాధురి, మల్లం శ్రీధర్, రాజులను ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులందరూ ప్రశంసించారు.

## బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో వారకళ్యాణం

*చిల్పూర్, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం అయిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం బుగులు వేంకటేశ్వరస్వామి వారి వార కళ్యాణాన్ని అర్చకులు వేదమంత్రోఛ్చారణలతో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో



జరిగిన స్వామివారి కళ్యాణానికి వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో ఎ ౦ జ ౦ స్వామివారి కళ్యాణం కన్నులారా తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం అనంతరం హైదరబాద్ వాస్తవ్యులైన దేవులపల్లి కృష్ణచైతన్య-శ్రీయ, గుండపనేని చంద్రశేఖర్‌రావు-దీపిక, పెద్దగోల్కొండ వాస్తవ్యులు మీసాల ఉర్మేందర- మౌనిక, బాపట్ల జిల్లా వాస్తవ్యులు గోనగోపిరాజు మల్లికార్జున్‌రావు-రమాదేవి అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో పోలీసుల కార్డెన్ సెర్చ్

*గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని గుండెంగ, తేజావత్‌రాంసింగ్‌తండా, గన్యచక్రుతండాల్లో శనివారం ఉదయం గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇళ్లల్లో సోదాలు నిర్వహించి అక్రమంగా నిల్వ చేసి ఉంచిన గుడుంబా తయారికి ఉపయోగించే బెల్లం పానకాన్ని ధ్వంసం చేసారు. అనంతరం గ్రామస్తులను సమావేశ పరచి పంచాయతి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం పాటించాల్సిన జాగ్రత్తలు,



చేయకూడాని పనుల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, రాజమౌళి, హెచ్‌సి వేణుగోపాల్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ గుడికి మైక్ బహుకరణ

*గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని గణపతిహనుమాన్ దేవాలయానికి దారావత్ రాములు, కమల దంపతులు రూ.35వేల విలువైన మైక్‌సెట్‌ను బహుకరించారు. ఈమేరకు శనివారం ఈ మైక్ సెట్‌ను ఆలయ నిర్వాహకులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు గ్రామ పెద్దల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మైక్ బహుకరించిన దంపతులను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో కీచక ఉపాధ్యాయుని సస్పెన్షన్

*రఘునాథపల్లి డిసెంబర్ 6*

మండలంలోని వెల్ది గ్రామంలో మోడల్ స్కూల్లో 9,10 తరగతులకు సాంఘిక శాస్త్రం, ఇంటర్ విద్యార్థులకు సివిక్స్ బోధిస్తూ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న కిచక ఉపాధ్యాయున్ని శనివారం పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జయ శ్రీ సస్పెండ్ చేసినట్లు తెలుస్తుంది. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం...... గతంలో కొడకండ్ల మోడల్ స్కూల్ లో పనిచేసిన తొండ రామకృష్ణ అనే వ్యక్తి వెల్ది మోడల్ స్కూల్లో గత సంవత్సరం క్రితం ఔట్సో ర్సింగ్ విధానంలో అవర్స్ బేసిడ్ టీచర్గా చేరి 9వ తరగతిలో సాంఘిక శాస్త్రం, ఇంటర్లో సివిక్స్ బోదిస్తున్నాడు. ఈ క్రమంలో గత కొంత కాలంగా రామకృష్ణ అనే ఉపాధ్యాయుడు 9వ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తు న్నాడు. అతని ఎంతకు మారక పోవడంతో గత రెండు నెలల క్రితం కొంతమంది తొమ్మిదవ తరగతి విద్యార్థినులు ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తుంది. పాఠశాల యాజ మాన్యం నిరక్ష్యం కారణంగా అతనిలో మార్పు రాక పోగా విద్యార్థినిల పట్ల అతని ప్రవర్తన ఎక్కువై పోయి అమ్మాయిలపై ఎక్కడ పడితే అక్కడ చేతులు వేస్తూ విద్యార్థినిలను ఇబ్బందులకు గురి చేస్తూ అసభ్యంగా ప్రవర్తించే వాడని వారు తెలిపారు. అతని తీరు పట్ల కొంత మంది విద్యార్థులు టీచర్లకు చెప్పిన కూడా పట్టించుకోకపోవడంతో అతని ఆగడాలకు అంతే లేకుండా పోయింది. దీంతో ఈ మధ్య 8వ తరగతి చదువుతున్న అమ్మాయి పట్ల ఆ కీచక ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె వెళ్లి అందులోనే 9వ తరగతి చదువుతున్న వల్ల బావకు విషయం తెలియజేసింది. దింతో అతని ప్రవర్తన వల్ల విసిగిపోయి న కొంతమంది విద్యార్థినిలు అంతా కలిసి పాఠశాలలో అ కిచక ఉపాధ్యాయుని తీరు పట్ల తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పడం జరిగింది. దీంతో శనివారం ఉదయం విద్యార్థినుల తల్లిదండ్రులు, ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం జిల్లా నాయ కులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అంతా కలిసి పాఠశాలకు చేరుకొని విద్యార్థి సంఘాలు ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ కీచక ఉపాధ్యాయుని బయటకి పిలవాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు విద్యార్థులు ఫిర్యాదు చేసిన ఎందుకు అతనిపై చర్యలు తీసుకోలేదని మండి పడ్డారు. విషయం తెలుసుకున్న ఆ కీచక ఉపాధ్యాయుడు పాఠశాలలోనే తలదాచుకోవడం జరిగింది. పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన పాఠశాల ప్రిన్సిపల్ 100 డయల్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని శాంతింప చేశారు. విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యా యున్ని వెంటనే విధులనుంచి తొలగించాలని విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తూ రాతపూర్వకంగా ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ వెంటనే ఆ కీచక ఉపాధ్యాయున్ని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు వారు తెలిపారు. ఈ మధ్య కాలంలో కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలకు సురపానకం సేవించి వస్తున్నట్టు తెలుస్తుంది. అంతే కాకుండా ఇలా విద్యార్థినుల పట్ల ఇంకా కొంతమంది కూడా అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు సమాచారం. ఆ కీచక ఉపాధ్యాయుల గురించి చెబితే తమ పరువు ఎక్కడ పోతుందో అని విద్యార్థినులు లో లోపల ఆవేదన చెందుతున్నట్టు సమాచారం తెలుస్తుంది. ఇప్పటి కైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు మోడల్ స్కూల్ పై ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, మండల ప్రజలు కోరుతున్నారు.








## మళ్లీ పోటీలో మాజీ సర్పంచ్‌లు

*గూడూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

మండలంలో జరగుతున్న పంచాయతి ఎన్నికల్లో మాజీ సర్పంచ్‌లు కూడా పలు చోట్ల బరిలో నిలిచారు. ప్రత్యక్షంగా మాజీ సర్పంచ్‌లతో పాటు గతంలో సర్పంచ్‌లుగా చేసిన వారి భర్తలు, భార్యలు కూడా పలు గ్రామాల్లో ఇప్పుడు పోటీ చేస్తున్నారు. మండలంలో పంచాయతి ఎన్నికలు తొలి విడతలోనే జరుగుతున్న క్రమంలో ఈనెల 11న మండలంలోని 41 గ్రామపంచాయతీల్లో పోలింగ్ జరగనుంది. ఒక గ్రామపంచాయతి సర్పంచ్ స్థానం ఏకగ్రీవం కాగా ఇంకా 40 పంచాయతీల సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగనుండగా పంచాయతి పోరులో మాజీ సర్పంచ్‌లు కూడా ఉన్నారు. మండలంలోని ఏపూరు గ్రామపంచాయతి నుండి గత టర్మ్‌లో సర్పంచ్‌గా చేసిన వాంకుడోతు మౌనిక ఇప్పుడు పోటీలో ఉన్నారు. అదేవిధంగా మట్టెవాడ గ్రామంలో 2013 నుండి 2018 వరకు సర్పంచ్‌గా చేసిన రేగ సుజాత మళ్లీ ఆ గ్రామం నుండి పోటీలో ఉండగా, ఇదే టర్మ్‌లో గాజులగట్టు సర్పంచ్‌గా చేసిన బోడ సుమిత్ర ఇప్పుడు కొత్తగా ఏర్పడిన హరిచందుతండా పంచాయతి సర్పంచ్ బరిలో ఉన్నారు. మండలంలోని పొనుగోడు సర్పంచ్‌గా ఇదే టర్మ్‌లో పని చేసిన తాటి బుచ్చయ్య ఈ పంచాయతి నుండి బైఫరికేట్ అయిన చిర్రకుంటతండా సర్పంచ్‌గా ఈసారి పోటీలో ఉన్నారు. అయోధ్యాపురం గ్రామంలో 2001-2006 టర్మ్‌లో సర్పంచ్‌గా చేసిన భూక్య ఉమ మళ్లీ ఈసారి సర్పంచ్ పోరులో ఉన్నారు. ఆమె భర్త వెంకన్న కూడా 2006-2012 టర్మ్‌లో ఆ గ్రామ సర్పంచ్‌గా పని చేసారు. ఇదిలా ఉండగా గూడూరు సర్పంచ్‌గా గత టర్మ్‌లో పని చేసిన నూనావత్ రమేష్‌నాయక్ భార్య అనిత, వార్డు సభ్యుడిగా పని చేసిన వాంకుడోతు కొమ్మాలునాయక్ భార్య సునిత ఈ ఎన్నికల్లో గూడూరు సర్పంచ్ స్థానానికి ముఖాముఖి పోటీలో ఉన్నారు. మండలంలోని చిన్నాఎల్లాపురం సర్పంచ్‌గా గత టర్మ్‌లో పని చేసిన డిఎస్ బాలు భార్య బాజు ఇప్పుడు సర్పంచ్‌గా పోటీ చేస్తున్నారు. ఇదే టర్మ్‌లో ఎర్రకుంటతండా సర్పంచ్‌గా కొనసాగిన గుగులోతు రాజశేఖర్ భార్య సరిత అదే గ్రామ సర్పంచ్‌గా, గుండెంగ సర్పంచ్‌గా చేసిన రవిసింగ్‌రాథోడ్ భార్య కవిత, ఈ గ్రామం నుండే 2001-06 టర్మ్‌లో సర్పంచ్‌గా చేసిన బోడ రాంధన్ భార్య బోడ రాజిలు గుండెంగ సర్పంచ్‌గా పోటీ పడుతున్నారు. గతంలో దామరవంచ సర్పంచ్‌గా పని చేసిన బానోతు శంకర్ భార్య సుజాత సక్రుతండాలో, మదనాపురం గ్రామ సర్పంచ్‌గా పని చేసిన బోడ సక్రు భార్య పద్మ ఇప్పుడు ఆయా గ్రామాల సర్పంచ్ స్థానాలకు పోటీ చేస్తున్నారు. మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో గత టర్మ్‌లో సర్పంచ్‌గా చేసిన దారావత్ సరిత భర్త బాలాజి, జంగుతండా సర్పంచ్‌గా చేసిన భూక్య అరుణ భర్త మంగీలాల్ ఇప్పుడు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లుగా బరిలో ఉన్నారు. ఇదిలా ఉండగా దామరవంచ మాజీ ఎంపిటిసి స్వాతి ఈసారి అదే పంచాయతి సర్పంచ్ పదవికి పోటీలో నిలిచారు.

## బుధవారం నాటి గూడూరు సంత రద్దు

*గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

ఈనెల 11న మండలంలో పంచాయతి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈనెల 10న బుధవారం గూడూరులో జరగాల్సిన వారాంతపు సంతను రద్దు చేస్తున్నట్లు పంచాయతి కార్యదర్శి బండి అశోక్ తెలిపారు. పోలింగ్‌కు సంబంధించి 10న మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి పంపిణి ప్రక్రియ నేపథ్యంలో ఆరోజు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండల ఎన్నికలకోడ్ అధికారి, తహసిల్దార్ ఆదేశాల మేరకు ఆరోజు జరిగే వారాంతపు సంతను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అంగడి లీజుదారుతో పాటు వ్యాపారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని పంచాయతి కార్యదర్శి కోరారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎంపి పరామర్శ

*గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

ఇటీవల మాతృ వియోగానికి గురైన మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ఎండి కాసింను మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత శనివారం పరామర్శించారు. కాసిం తల్లి దౌలత్‌బీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీహనుమాన్‌తండాకు చెందిన హచ్యానాయక్ కూడా ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా కవిత పరామర్శించి మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.



# పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

**- ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రామ పంచాయతి సర్పంచ్, వార్డు సభ్యుల సాధారణ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. శనివారం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో మైక్రో అబ్జర్వర్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని జనరల్ అబ్జర్వర్ రవికిరణ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పలు సూచనలు తెలిపారు.పోలింగ్ ఏజెంట్ల ప్రవర్తన, వారి ఫిర్యాదులపై తక్షణ చర్య, గ్రామపంచాయతీ కౌంటింగ్ సెంటర్‌లో ఏర్పాట్లు పరిశీలించడం, కౌంటింగ్‌కు సంబంధించిన ప్రతీదశను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం, ఫలితాల ప్రకటన, ఎన్నిక సర్టిఫికేట్ జారీ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.



**- ఎన్నికల సంఘం సూచనలు పాటించాలి..: రవికిరణ్ (జనరల్ అబ్జర్వర్)**

పోలింగ్ ఏజెంట్ల హాజరు, వారి కార్యకలాపాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు పాటించాలని జనరల్ అబ్జర్వర్ రవికిరణ్ తెలిపారు.పోలింగ్ స్టేషన్‌లో అనవసర రద్దీ లేకుండా యాక్సెస్ నియంత్ర ణకౌంటింగ్ ప్రక్రియలో పారదర్శకత, వీడియో రికార్డింగ్, ప్రోటోకాళ్ల అనుసరణఫలితాల ప్రకటనా విధానంపట్ల జాగ్రత్త వహించాలన్నారు.ఫలితాల అనంతరం నిర్వహించే ఉపసర్పంచ్ ఎన్నికను తెలంగాణ పంచాయతీరాజ్ నియమాల ప్రకారం పర్యవేక్షించాలన్నారు.మైక్రో అబ్జర్వర్లు తప్పనిసరిగా పోలింగ్ టీమ్‌లతో కలిసి పోలింగ్ స్టేషన్లు, రిసెప్షన్ సెంటర్లు సమయానికి చేరుకోవాలన్నారు.ప్రతీపోలింగ్ స్టేషన్‌లో పోలింగ్‌కు సంబంధించిన అన్నిఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అన్నది జాగ్రత్తగా పరిశీలించాలన్నారు.పోలింగ్‌స్టేషన్లలో అస్యూర్డ్ మినిమం ఫెసిలిటీస్ (ఎఎంఎఫ్ఎస్) పూర్తిగా అందుబాటులో ఉన్నాయి, లేదా అని తనిఖీ చేసి ధృవీకరించాలన్నారు.ఏ పరిస్థితుల్లోనూ మైక్రో అబ్జర్వర్లు ప్రెసైడింగ్ ఆఫీసర్ లేదా పోలింగ్ ఆఫీసర్ పాత్రలో వ్యవహరించకూడదన్నారు. పోలింగ్ ఏజెంట్లు సక్రమంగా హాజరయ్యారా, వారు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటిస్తున్నారా అన్నది పర్యవేక్షించాలన్నారు.

శిక్షణలో పోలింగ్‌కు సంబంధించిన కీలకఅంశాలు బ్యాలట్ బాక్స్ పరిశీలన, సీరియల్ నంబర్ల నమోదు, మార్క్డ్ కాపీ ఆఫ్ ఎలక్టోరల్ రోల్ తయారీ, పోలింగ్ కేంద్ర ప్రవేశ నియంత్రణ, ఓటర్ల గుర్తింపు, ఇండిలేబుల్ సిరా గుర్తు వేయడం, ఓటర్ల నమోదు ప్రక్రియలు, వికలాంగులు/వృద్ధుల సహాయం, పోలింగ్‌కేంద్రం చుట్టూ ప్రచారం లేదా ఒత్తిడుల పరిశీలన వంటి అంశాలపై మాస్టర్ ట్రైనర్ మెరుగు రామరాజు పాల్గొన్న మైక్రో అబ్జర్వర్లకు విస్తృత అవగాహన కల్పించారు.అలాగే కౌంటింగ్ సమయంలో మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ బాధ్యతలు, ఫలిత పత్రాలు సక్రమంగా సిద్ధమయ్యాయా అనే విషయాలను పరిశీలించే విధానాలపై కూడా మార్గదర్శకాలను సూచించారు. శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ మాధురిషా, ఇంచార్జ్ డిపిఓ వసంత తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 6 ప్రభాతవార్త :**

కాకినాడలోని జేఎన్టీయూ వర్సిటీలో ఈ నెల 10 నుండి 14 వరకు జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్‌యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి సాయికుమార్ ఎంపికైనట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో విద్యతోపాటు క్రీడలను కూడా విశేషంగా ప్రోత్సహిస్తున్నామని విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తుండటం కళాశాల గౌరవాన్ని మరింత పెంచుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాక భవిష్యత్‌లో ఉన్నత స్థాయి అవకాశాలకు దారితీస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఏ.టి.బి.టి. ప్రసాద్ పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.




## హోంగార్డుల సేవలు పోలీస్ శాఖకు బలమైన అండ

**-బందోబస్తు, రక్షణ చర్యల్లో హోంగార్డుల సేవలు అమూల్యం**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-ఘనంగా 63వ హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు**

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**



63వ హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సేవలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి సన్మానాలుభూపాలపల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో 63వ హోంగార్డ్ రైజింగ్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హోంగార్డుల సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశాన్ని అందించారు. ఎస్పీ మాట్లాడుతూ..భూపాలపల్లి జిల్లాలో మొత్తం 104 మంది హోంగార్డులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు బలమైన అండగా నిలుస్తున్నారు. మన దేశంలో 1946లో బాంబేలో ఏర్పాటు చేసిన హోంగార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. అత్యవసర పరిస్థితులలో స్పందన, బందోబస్తు విధులు, ప్రజా రక్షణ చర్యల్లో హోంగార్డుల సేవలు అమూల్యం" అని పేర్కొన్నారు. తనిఖీలు, చట్టం-సరళి నిర్వహణ, బందోబస్తు విధుల్లో ప్రతిభ కనబరిచిన 10 మంది హోం గార్డులను ఎస్పీ ప్రశంసపత్రాలతో అభినందించారు. అలాగే ఇటీవల మరణించిన హోంగార్డ్ శంకర్ కుటుంబానికి రూ.15,000/- చెక్కును అందజేశారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వాలీబాల్, ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రధానం చేశారు. క్రీడా కార్యక్రమాలు హోం గార్డులలో శారీరక సామర్థ్యం, మానసిక ఉల్లాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు.వేడుకల్లో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, సిఐ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, వెల్ఫేర్, హోంగార్డ్స్ ఆర్ఐ పూర్ణచందర్, ఆపరేషన్ ఆర్ఐ కాశీరాం, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి, హోంగార్డ్ సిబ్బంది, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలి

**-ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**

పారదర్శక, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం గణపురం మండలంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులు, స్టేజి 2 అధికారులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహణలో ఏమైనా సందేహాలుంటే సిబ్బంది శిక్షణా తరగతుల్లో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణలో చాలా జాగ్రత్తగా ఉండాలని,




ఎలాంటి చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 10 వ తేదీన పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు అదేరోజు చేరుకుని 11వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్ధతిలో జరుగుతుందని, బయటికి కనిపించకుండా కంపార్ట్ మెంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 11వ తేదీన ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాల్సి ఉంటుందని ముందుగానే అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ ప్రారంబానికి ముందు ముగిసిన తదుపరి ఏజెంట్లు సంతకాలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ వంటి గంట వరకు ముగుస్తుందని అప్పటికే ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగానికి వేచి ఉన్నట్లుయితే క్యూ లైన్ వెనుక నుండి ముందు వరకు సీరియల్ నంబర్ల స్లిప్పులు జారీ చేయాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తదుపరి 2 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభం కావాలని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డా కుమారస్వామి, తహసీల్దార్ సత్యానారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, మాస్టర్ ట్రైనర్లు ఎస్ శ్రీధర్, బి.రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ముఖగుర్తింపు నమోదు కార్యక్రమం ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 6 ప్రభాతవార్త :**

ఉద్యోగుల హాజరు పద్ధతిలో భాగంగా అమలు చేయనున్న ముఖ గుర్తింపు నమోదు ప్రక్రియ వ్యవస్థను రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పర్యవేక్షించారు. నియమిత షెడ్యూల్ ప్రకారం విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కార్యాలయాలు, విద్యావిభాగాలు, ఆఫీసుల్లో ఈ గుర్తింపు ప్రక్రియను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. శనివారం మొదటి రోజు పరిపాలన భవనం, పరీక్షల విభాగం ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) ఉద్యోగుల ముఖ గుర్తింపు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రిజిస్ట్రార్ పేర్కొన్నారు. డిసెంబర్ 8 వ తేది



(సోమవారం)కుడా నమోదు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి.రమ విశ్వవిద్యాలయ నెట్‌వర్కింగ్ సెల్ సంచాలకుడు డాక్టర్ డి.రమేష్ పర్యవేక్షణలో కొనసాగుతోంది.

## మండలంలో ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం నామినేషన్ ల ఉపసంహరణ కు అధికారులు అవకాశం ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా చిట్యాల మండలాన్ని సెకండ్ విడతలో చేర్చారు. మండలంలో 26 గ్రామపంచాయతీలకు, 218 వార్డు సభ్యుల స్థానాల ఎన్నికల నిర్వహణకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఈనెల 14న సర్పంచ్, వార్డు సభ్యుల కు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నిర్వహించిన ఉపసంహరణ ప్రక్రియ సందర్భంగా ఐదు గ్రామాలు ఏకమయ్యాయి. మండలంలోని ఎలేటి రామయ్యపల్లి, బావు సింగ్ పల్లి, ముచినిపర్తి, పాశి గడ్డ తండా, చైన్ పాక, గ్రామాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఏకగ్రీవమైనట్లు అధికారులు తెలిపారు. ఆదర్శంగా నిలిచిన ఐదు గ్రామాల ప్రజలను, ప్రజాప్రతినిధులను మండల ప్రజలు, అధికారులు ప్రశంసలతో ముంచిత్తుతున్నారు. ఏలేటి రామయ్య పల్లి సర్పంచ్ గా కోడారి అశోక్, ముచినిపర్తి సర్పంచ్ గా ఇంగిలి రాజేందర్, భావుసింగ్ పల్లి సర్పంచ్ గా ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చైన్ పాక సర్పంచ్ గా మాంత మనోహర్, పాసిగడ్డ తండ సర్పంచ్ గా లావుడ్య రవీందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇది ఇలా ఉండగా మిగతా 21 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏకగ్రీవమైన సర్పంచులు రంగులు పులుముకుని ఆనందోత్సవాల్లో తెలియాడారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య.**

చిట్యాల, డిసెంబర్ 7 ప్రభాత వార్త :



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకుడు దొడ్డి కిష్టయ్య, రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్ దళిత బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని తెలిపారు. కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలకు ఓటు హక్కు, స్వేచ్ఛ హక్కు, రిజర్వేషన్ల కేటాయింపులు భారత రాజ్యాంగం ద్వారానే సాధ్యమయ్యాయి అని గుర్తు చేశారు. మహనీయుల ఆశయాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ఏపిఎం రాజేందర్, టైపిస్టు ప్రభాకర్ , రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు దెబ్బటి రమేష్, ప్రభాకర్, సరి గొమ్ముల రాజేందర్, కటుకూరి రాజు, ఊరుకుంట్ల కిరణ్, గడ్డం కొండయ్య, సదానందం, పాము కుంట్ల చందర్, గుర్రపు తిరుపతి, శీలపాక ప్రణీత్, గుర్రపు రాజమౌళి, టేకు కిషన్, గుర్రపు శంకర్, సాదా స్వామి, శనిగరపు మొగిలి, సరి గొమ్ముల సురేష్ , విగ్రహ దాత కట్కూరి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. ..

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

చిట్యాల (మొగుళ్లపల్లి), డిసెంబర్ 6 ప్రభాతవార్త :



ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈమేరకు శనివారం మొగుళ్లపల్లి మండలం లోని రంగాపురం, ఇస్సిపేట, ములుకలపల్లి, పిడిసిల్ల గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన పబ్లిక్ కార్నర్ సమావేశాలలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలుపరచినట్లు చెప్పారు. బి ఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధిని మరిచి, దోచుకోవడమే ఎజెండాగా చేశారని మండిపడ్డారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందినట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలే పాలకులని పునరుద్ఘాటించారు. పాత కొత్త తేడా లేకుండా పనిచేస్తూ అభ్యర్థుల గెలుపు కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమాన్ని చూసి స్థానిక పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు రేస్ మమత, యారా ముకుందం, పాడుగుల సరోజన, దండ లక్ష్మీ లకు ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు తక్కళ్లపల్లి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఎండి రఫీ, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, పోలినేని లింగారావు, నరహరి బక్కిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త

టీపీసీసీ ఆదేశాల మేరకుఅంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జయశంకర్



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజ్యాంగం యొక్క ఆత్మ లాంటి రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివి, రాజ్యాంగ విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అంబేద్కర్ మనకు ఇచ్చింది కేవలం ఒక గ్రంథం కాదనీ, ఒక దిశ... ఒక మార్గం...ఆ దిశలోనే ఈ దేశాన్ని నడిపించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బోధించిన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం ఇవన్నీ రాజ్యాంగ మూల సూత్రాలు. ఈ విలువలను కాపాడింది, అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు. కానీ ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న నాయకుల వల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, వీరి 11 సంవత్సరాల పాలనలో రాజ్యాంగ సంస్థలను బలహీన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ,నాయకులు జంపన్న, వైనల రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భువన సుందర్, అంబాల శీను, చల్లూరి సమ్మయ్య, మధుకర్ రెడ్డి, రాజేందర్, బొడ్డు అశోకు, కిరణ్, మహిళా పట్టణ అధ్యక్షురాలు మాలతి, కోమల,పుష్ప, లక్ష్మీ, పద్మ, దేవి పోతార్ల ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మాట్టేవాడ సురేష్, అనూప్, భాస్కర్,మైనార్టీ పట్టణ అధ్యక్షుడు హైమద్, హబీబ్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిట్యాల అఖిల్, తిలక్ చారి, రాజు, రాజేందర్, మాజీ కౌన్సిలర్ చల్ల రేణుక, గుమస భూమయ్య, దుర్గం బిక్షపతి,బౌత్ విజయ్, కంచర్ల సదానందం, బౌతు రమేష్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు

భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ మాట్లాడుతూ దేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత జ్ఞాన శిఖరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తికి హక్కులు ప్రసాదించిన త్యాగమూర్తి ఆయనను స్మరించుకోవడంతో పాటు తన ఆశాయ సాధనలో భారత దేశ సమాజమంతా ప్రయాణించగలిగినప్పుడే ఆయన కన్న కలలు నెరవేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బట్టు రవి భూపాలపల్లి బిజెపి అర్బన్ అధ్యక్షులు గీసా సంపత్ కుమార్, రూరల్ అధ్యక్షులు పులిగుజ్జ రాజు, జిల్లా నాయకులు తాటికంటి రవి కుమార్, మాచనవేన రవీందర్, చెక్క శంకర్, పొన్నాల కొమురయ్య రాజేష్, పాపయ్య ,వేణు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 6 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజానికి శిల్పి, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ జ్యోతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధునిక భారతానికి బాటలు వేసిన మహోన్నత నాయకుడని, ఆయన చూపించిన బౌద్ధిక స్ఫూర్తి యువతకు మార్గదర్శకమంటూ పేర్కొన్నారు. సమాజంలోని ప్రతీవ్యక్తికి సమాన హక్కులు సంపాదించిపెట్టడానికి జీవితమంతా పోరాడిన దృఢ సంకల్పం అంబేద్కర్‌దేనని, ఆయన రాజ్యాంగ నిర్మాణంలో ప్రదర్శించిన దూరదృష్టి ప్రపంచానికి ఆదర్శమన్నారు. విద్యమాత్రమే వ్యక్తిని శక్తివంతం చేసే సాధనమని అంబేద్కర్ విశ్వసించారని, ఆదిశగా విద్యార్థులు కృషి చేయాలని ప్రొఫెసర్ జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**– ఆదర్శప్రాయుడు అంబేద్కర్...:**

ఆదర్శప్రాయుడు అంబేద్కర్అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఎస్సీ/ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో పాటు పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ కే. అనితా రెడ్డి తో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.



# డా. బి. ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు

దాసరి బుజ్జి.

మంగపేట డిసెంబర్6, ప్రభాతవార్త.

శనివారం డా బి. ఆర్.అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం (రి. స్రె. 184/85) మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల దగ్గర,పుస్పాలు, పూలమాలల తో ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. తిమ్మంపేట అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, మరియు ప్రధాన కార్యదర్శి బోడ శివ ఆధ్వర్యంలో తిమ్మంపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా మంగపేటలో అంబేద్కర్ సంఘం మండల నాయకులు దాసరి ఎల్లన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా కమలాపురంలో అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నివాళులు అర్పించి సమావేశం నిర్వహించి ప్రజాస్వామిక, అభ్యుదయ వాదులు ఎస్ సీ, ఎస్టి, బీసీ మైనారిటీ నాయకులు, ఉద్యమకారులు అంబేద్కర్ ఆలోచన విధానం పై, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎదుర కొంటున్న సమస్య లపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మంగపేట అంబేద్కర్ విగ్రహ ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు,అంబేద్కర్ సంఘం సలహాదర్లు పూజారి సురేందర్ బాబు,,



జిల్లా నాయకులు ఎల్పి ముత్యాలు, కర్రి నాగేంద్ర బాబు,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర నరేష్, ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, గులగట్టు విజయరావు, అంబేద్కర్ సంఘం సలహాదర్లు నల్లూరి పద్మారావు, పప్పు వెంకటరెడ్డి, ఆదర్శ ప్రసాద్, మెడిపెల్లి వెంకటేశ్వర్లు, చింత సుబ్బు, తుక్కని శ్రీను, సిద్ధం శెట్టి లక్ష్మి న రావు, పబ్బోజు సత్యనారాయణ,గుడిసెవా నాగేశ్వరావు, కృష్ణస్వామి, కృష్ణరెడ్డి, శ్రీను,కుర్షిద్ అలీ చింత చంద్రవంతి, సరళ రాణి, మెడిపెల్లి రాణి, శానం నిర్మల,చిట్యాల పురుషోత్తం, శానం సతీష్, మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం, మంగపేట మండల నాయకులు గాజర్ల రాజు, మెడిపెల్లి శేషి, బూర్గుల సతీష్, బసరకాని నాగార్జున్న రవి బాను,తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంలో సిపిఐ హవా...

నాలుగు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం









**కొత్తగూడెం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ లో భాగంగా మూడు దఫాలుగా పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని చుంచుపల్లి, పాల్వంచ మండలాలకు ఈనెల 14వ తేదీన రెండవ దఫా లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా గత నెల 30 నుండి ఈ నెల రెండవ తేదీ వరకు అభ్యర్థులు తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. అయితే కొన్ని పంచాయితీలు ఏకగ్రీవం దిశగా అడుగులు వేస్తున్నాయి. దీంతో కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం నాలుగు సర్పంచ్ స్థానాలను సిపిఐ తన ఖాతాలో వేసుకుంది. నాలుగు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం చేసుకొని తన సత్తాను చాటుకుంది. చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీ సర్పంచ్ గా భూక్య శాంతి శ్రీ, పాల్వంచ మండలంలో బిక్కు తండా పంచాయతీ సర్పంచ్ గా భూక్యా ఝాన్సీ, సంగం సర్పంచ్ గా బానోత్ రవి, తవిసెలగూడెం పంచాయతీ సర్పంచ్ గా రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే గత నాలుగు దశాబ్దాలుగా విద్యానగర్ సర్పంచ్ స్థానం సిపిఐ చేజించుకుంటుంది. సిపిఐ పార్టీపై ప్రజలుకున్న నమ్మకంతో గత నాలుగు దశాబ్దాలుగా విద్యానగర్ సర్పంచ్ స్థానాన్ని సిపిఐకే కైవసం చేసారు.

# ఆశీర్వదించండి....అభివృద్ధి చేస్తా

**పాలంపేట అభివృద్ధి నా హక్కు మంత్రి సీతక్క సహాయంతో**

**కోట్ల నిధులు తీసుకువస్తా**

**కత్తెర గుర్తుపై ఓటు వేయండి**

**మాభివృద్ధికి సహకరించండి**

**పాలంపేట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వకులాభరణం శ్రీనివాస్**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క అండదండలతో కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి పాలంపేట గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వాకులాభరణం శ్రీనివాస్ పేర్కొన్నారు. గత పది సంవత్సరాల నుండి గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోక వెనుకబాటుకు గురైందని విమర్శించారు. నేను అలా కాకుండా ప్రజల సమస్యలు తెలిసినవాడిగా 24 గంటలు ప్రజల మధ్యనే ఉండి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా మన గ్రామంలో యువత కోసం గ్రంథాలయం, క్రీడా ప్రాంగణం, ఏర్పాటుకు చేస్తానని హామీ ఇచ్చారు. పాలంపేట గ్రామ ప్రజల కోసం సైడ్ కాలువల నిర్మాణం, నూతన మంచినీటి పైప్లైన్, కోతుల బెడద, నిరంతర విద్యుత్ సదుపాయం, తదితర మౌలిక సదుపాయాలతో పాటు, కుల సంఘాల భవనాల నిర్మాణం, పాలంపేట గ్రామం నుండి రామప్ప దేవాలయం వరకు నాలుగు లైన్ల రోడ్డుతో పాటు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఏర్పాటు చేయిపిస్తానని తెలిపారు. ఇప్పటికే గౌడ కుల సంఘం మిత్రుల కోసం కాటమయ్య దేవాలయానికి 10 లక్షల రూపాయలు ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగిందని ఇంకా 20 లక్షల మంజూరు కోసం కృషి చేస్తానని వకులాభరణం శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం మన గ్రామంలో ఉండడం మన అదృష్టంగా భావిస్తూ రామప్ప దేవాలయం అభివృద్ధికి మంత్రి సీతక్క కోట్ల రూపాయలతో రామప్ప చెరువులో భారీ శివలింగం తో పాటు, ఉయ్యాల వంతెన, ఏర్పాటుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. మన రామప్ప దేవాలయం, పాలంపేట గ్రామానికి అనుసంధానంగా మోడల్ బస్టాండ్, నిర్మాణానికి జీవిస్తున్న వారికి శాశ్వత దుకాణం నివాసం ఏర్పాటుకు కృషి చేస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు. మహిళా సంఘాలకు రుణాలు, విద్యార్థులకు విద్యా సౌకర్యంతో పాటు, స్కాలర్షిప్ ల కోసం ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలన్నీ అర్హులైన పేదలందరికీ పంచుతానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీని గెలిపిస్తే బోసిపోయిన ఊరులా అభివృద్ధికి దూరంగా ఉంటుందన్నారు. గత పది సంవత్సరాలుగా మీ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తినని ఇప్పటికే నేను కొంతమంది బీద కుటుంబాలకు కొంత మేర ఆర్థిక సహాయం చేసి ఉన్నానని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ప్రజాసేవ కోసం పాటుపడతానని శ్రీనివాస్ తెలిపారు. అందుకోసం కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని శ్రీనివాస్ ప్రాధేయపడ్డారు.

మరియు అంగన్వాడి సెంటర్ల భవన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఇవన్నీ అభివృద్ధి పనులు మన గ్రామానికి రావాలంటే అధికార కాంగ్రెస్ పార్టీ తో పాటు మంత్రి సీతక్క అండదండలతోనే సాధ్యమవుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాకు కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అంతేకాకుండా రామప్ప దేవాలయం వద్ద ఉన్న చిరు దుకాణాలతో

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ప్రముఖులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శనివారం హై కోర్టు జడ్జీ ఈ వి వేణుగోపాల్ మరియు హనుమకొండ జిల్లా ఎలక్షన్ అబ్జర్వర్ కిల్లు శివకుమార్ నాయుడు ఐఏఎస్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ మండపంలో వారిని ఈవో బిల్లా శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. వారి వెంట ములుగు భూపాలపల్లి జిల్లా జడ్జిలు సూర్య చంద్రకళ, రమేష్ బాబు, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జోత్స్న, దిలీప్ నాయక్, తహసీల్దార్ గిరి బాబు, సిఐ సురేష్, ఎస్సై చల్ల రాజు, ఈవో శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, పోలీస్, రెవిన్యూ, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు తదితరులు ఉన్నారు





# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ లు పేర్కొన్నారు. శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని కులాలను మతాలను సమానంగా ఉండాలని రాజ్యాంగం రచించారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, గుంటుక సదాశివం, పట్టణ ప్రధాన కార్యదర్శి కుదుకల రఘు, మద్దెల లావణ్య, సుంకే అశోక్, పట్టణ ఉపాధ్యక్షుడు బొడ్ల ఆనంద్ , లోలపు అనిల్, బొడ్ల నరేష్, కలిగోట శ్రీకాంత్, భీమ్నాథ్ విజయ్, అరిగెల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.